మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com



మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 03 | పేజీలు : 12 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | సోమవారం 03 ఫిబ్రవరి 2025 | వెల : 2-00


# బీజేపీని గెలిపించాలి

## బీజేపీ గెలుపు కోసం హస్తినలో సీఎం చంద్రబాబు ప్రచారం

## ఢిల్లీలోని తెలుగు ప్రజలకు చంద్రబాబు పిలుపు



స్వర్ణసాగరం ఢిల్లీ/అమరావతి

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు పాల్గొన్నారు. షాద్రా బీజేపీ అభ్యర్థి సంజయ్ గోయల్‌కు మద్దతుగా బీజేపీ బహిరంగ సభలో చంద్రబాబు, కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, మాజీ కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఏపీ బీజేపీ నేతలు మాధవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, రమేష్ నాయుడు పాల్గొన్నారు.
చంద్రబాబు ఎన్నికల ర్యాలీకి భారీగా ఢిల్లీలోని తెలుగు ప్రజలు తరలివచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ఢిల్లీలోని తెలుగు ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు కాళు మొక్కి షాద్రా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ గోయల్ ఆశీర్వాదం తీసుకున్నారు. తెలుగులో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికారు. తెలుగు ప్రజల హృదయాల్లో చంద్రబాబు నిలిచిపోయారని కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షులు, విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ ఇతర పార్లమెంట్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. - మిగతా3లో



# ఉత్తరాంధ్రతోపాటు సీమకు అన్యాయం

- శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ
- ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకో లేదు
- ఈ బడ్జెట్ తీరు చూస్తే.. రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్నట్లుగా ఉంది
- పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు తగ్గిస్తే ఉత్తరాంధ్రతోపాటు రాయలసీమకు తీరని అన్యాయం
- సంపద సృష్టిస్తామని సీఎం చంద్రబాబు మాటలు ఏమయ్యాయి?

స్వర్ణసాగరం విశాఖపట్నం

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన సాధారణ బడ్జెట్.. రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందని శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకో లేదని ఆయన విమర్శించారు. ఆదివారం విశాఖపట్నంలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ తీరు చూస్తే.. రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్నట్లుగా ఉందన్నారు. రాష్ట్రంలోనే కాదు.. కేంద్రంలో సైతం కూటమి ప్రభుత్వమే కొలువు తీరిందని.. కానీ నిధులు కేటాయింపులో ఏపీకి మాత్రం అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం - మిగతా3లో

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు



- ఏపీ ప్రభుత్వం మరో ముందడుగు
- రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్
- హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అనువైన భవనాన్ని ఎంపిక చేసేందుకు ఈ నెల 6న కర్నూలుకు హైకోర్టు జడ్జిల బృందం
- బెంచ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు

స్వర్ణసాగరం నంద్యాల

కూటమి ప్రభుత్వం త్వరితగతిన కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టిందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అనువైన భవనాన్ని ఎంపిక చేసేందుకు ఈ నెల 6న హైకోర్టు జడ్జిల బృందం కర్నూలుకు వస్తున్నారని అన్నారు. - మిగతా3లో

# మావోయిస్టుల కుట్ర భగ్నం

- 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం పకడ్బందీ వ్యూహ రచనతో ముందుకు వెళ్తోంది.
- ఊసూరు – ఆనపల్లి రహదారిలో 25 కేజీల ఐఈడీ బాంబ్ డిటెక్ట్ స్క్వాడ్ గుర్తింపు
- సీఆర్‌పీఎఫ్ 196 బెటాలియన్ ఆధ్వర్యంలో ఐఈడీ ధ్వంసం




# గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలి

- గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాలు వారు పర్యవేక్షిస్తేనే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని
- మన ప్రజాస్వామ్య వ్యవస్థలో అలాంటి మార్పు జరుగాలి
- అలాగే గిరిజన వ్యవహారాల శాఖను నిర్వహించాలనే తన కోరిక
- కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ



# ఢిల్లీలో బీజేపీదే అధికారం

- ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం..
- మార్చి 8న మహిళల ఖాతాల్లోకి..
- ఆరోగ్య రంగంలోనూ 'ఆపద' ప్రభుత్వం అవినీతికి పాల్పడింది
- అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తాం
- బీజేపీ తాజా బడ్జెట్ తర్వాత ఏడాదికి రూ.12 లక్షలు సంపాదించేవారు కూడా ఒక్క రూపాయి పన్ను కట్టాల్సిన అవసరం లేదు
- ఏ ఒక్క మురికివాడను కూల్చం.. మోదీ భరోసా
- ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ

## మేం వాళ్లకే భయపడలేదు...

# ఈ పెద్దిరెడ్డి ఎంత!

- నువ్వు అడవి దొంగ.. పెద్దిరెడ్డి బండారం బయటపెట్టిన నాగబాబు
- పుంగనూరు నియోజకవర్గంలో జనసేన సభ
- హాజరైన నాగబాబు
- పెద్దిరెడ్డి భూ దోపిడీకి పాల్పడ్డాడు
- పెద్దిరెడ్డి కాదు... ఇంకే రెడ్డి వచ్చినా భయపడేది లేదంటూ వ్యాఖ్యలు



స్వర్ణసాగరం చిత్తూరు

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై జనసేన అగ్రనేత నాగబాబు సంచలన ఆరోపణలు చేశారు. పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమాస్తులు సంపాదించారని ఆరోపించారు.అడవి దొంగ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని ఆరోపించారు. పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమాస్తులు సంపాదించారని విమర్శించారు. అసెంబ్లీకి రాని పెద్దిరెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో చెరువులు ఆక్రమించారని ఆరోపించారు. చిత్తూరు జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గం సోమల దగ్గర ఆదివారం "జనంలోకి జనసేన" పేరిట జనసేన భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభలో నాగబాబు పాల్గొని వైసీపీ, పెద్దిరెడ్డిపై షాకింగ్ కామెంట్స్ చేశారు. అవినీతి చేసిన వైసీపీ నేతలను జైలుకు పంపిస్తామని నాగబాబు హెచ్చరించారు. వైసీపీ ఖాళీ అయిపోతోంది. - మిగతా3లో




## మధ్యతరగతి ప్రజల

# విన్నపాలను విన్నాం

- బ్యూరోక్రాట్స్‌ను ఒప్పించే పని కూడా మోదీనే చేశారు: నిర్మలా సీతారామన్
- ట్యాక్స్ రిలీఫ్ విషయంలో ప్రధాని మోదీ ముందు నుంచి ఓ క్లారిటీతో ఉన్నారు
- ప్రధాని మోదీ ఎప్పుడూ మధ్యతరగతి గురించే ఆలోచిస్తారు
- ఆయనను కన్విన్స్ చేయడానికి పెద్దగా కష్టపడలేదు
- నిజానికి ఈ ట్యాక్స్ శ్లాబ్‌లను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఎప్పటి నుంచో కసరత్తు చేస్తోంది

# ఢిల్లీలో బీజేపీదే అధికారం



**న్యూఢిల్లీ:** ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం రాబోతున్నదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈసారి ఢిల్లీలో బీజేపీదే అధికారమని ఆయన చెప్పారు. ఫిబ్రవరి 8న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఖాతాల్లో రూ.2,500 చొప్పున పడుతాయని హామీ ఇచ్చారు. ఆర్కే పురం ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ.. ఆప్ ప్రభుత్వం అసత్యాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో ఏ ఒక్క గుడిసెను తొలగించబోమని, సంక్షేమ పథకాలను రద్దు చేయబోమని, అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని ప్రధాని స్పష్టంచేశారు. ఆరోగ్య రంగంలోనూ 'ఆపద' ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, ప్రజలను దోచుకున్నవారు తిరిగి ఇచ్చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెహ్రూ హయాంలో రూ.12 లక్షల ఆదాయం ఉంటే నాల్గో వంతు వేతనాన్ని ప్రభుత్వం ట్యాక్స్ రూపంలో వెనక్కి తీసుకునేదని, ఇందిర హయాంలో అయితే రూ.12లక్షల ఆదాయంపై దాదాపు రూ.10 లక్షలు ట్యాక్స్ రూపంలో పోయేవని ఆయన గుర్తుచేశారు.

పదిపన్నేండేళ్లకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.12 లక్షలు సంపాదిస్తే రూ.2.60 లక్షలు ట్యాక్స్ రూపంలో ఇవ్వాల్సి వచ్చేదని, బీజేపీ తాజా బడ్జెట్ తర్వాత ఏడాదికి రూ.12 లక్షలు సంపాదించేవారు కూడా ఒక్క రూపాయి పన్ను కట్టాల్సిన అవసరం లేదని ప్రధాని చెప్పారు. సోమవారం వసంత పంచమి వస్తోందని, ఆ తర్వాత వాతావరణంలో మార్పు ప్రారంభమవుతుందని అన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో అభివృద్ధికి సంబంధించిన కొత్త వసంతం రానుందని చెప్పారు. ఢిల్లీలో ఓటింగ్‌కు ముందే చీపురు పుల్లలు ఒక్కొక్కటి ఊడిపోతున్నాయని, ఆప్ నాయకులు ఆ పార్టీని వదిలి వెళ్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తే ఢిల్లీలోని ఒక్క మురికివాడను కూడా కూల్చమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే మురికివాడలను లక్ష్యంగా చేసుకుందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలను ప్రధాని కొట్టివేశారు. ఒక్క మురికివాడను కూడా తాము కూల్చే ప్రసక్తి లేదన్నారు. ఆప్ తమ ప్రకటనతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని, తాము ప్రచారం కోసం ప్రకటనలు చేయమని, చేసిన వాగ్దానాలను నిలబెట్టుకునేందుకు బడ్జెట్‌లో వెసులుబాట్లు కల్పిస్తామని ఢిల్లీలోని ఆర్కే పురంలో ఆదివారంనాడు జరిగిన ర్యాలీలో మోదీ పేర్కొన్నారు.

### పథకాలన్నీ కొనసాగిస్తాం

అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తామని ఢిల్లీ ప్రజలకు మోదీ భరోసా ఇచ్చారు. ప్రజాప్రయోజనాలకే తాము పెద్దపీట వేస్తామని, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఏ పథకాన్ని కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపేసే ప్రసక్తి ఉండదని చెప్పారు. పూర్వాంచల్, బిహారీ కమ్యూనిటీల నుంచి తనకు పెద్ద సంఖ్యలో మెసేజ్‌లు వచ్చినట్టు చెప్పారు. "వారి మనోభావాలను నేను అర్థం చేసుకోగలను. నేను కూడా పూర్వాంచల్ ఎంపీనే. కోవిడ్ సమయంలో వారి పట్ల కొన్ని పార్టీలు అనుచితంగా వ్యవహరించాయి. ఢిల్లీలోని బలవంతంగా పంపేశారు. కానీ బీజేపీ ప్రభుత్వం పూర్వాంచల్, బీహార్ ప్రజలకు ఎప్పుడూ బాసటగా ఉంటుంది" అని అన్నారు.

### స్థానిక రైతులకు మేలు చేసేందుకు మఖానా బోర్డ్

బీహార్ కోసం ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలను మోదీ వివరిస్తూ, మఖానా బోర్డు ఏర్పాటు వల్ల స్థానిక రైతులకు, ముఖ్యంగా మఖానా సేద్యంలో ఉన్న దళిత కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. దళిత కుటుంబాలకు మేలు చేసే పని ఎప్పుడూ తలపెట్టినప్పుడల్లా కొందరు వ్యక్తులు తనను పరిహసిస్తుంటారని చెప్పారు.

### మహిళలందరికీ రక్షణ కవచం

దేశంలోని తల్లులు, ఆడకూతుళ్లందరికీ మోదీ రక్షణ కవచంగా ఉంటారని ప్రధాని చెప్పారు. మూడోసారి దేశానికి తాను సేవలందిస్తున్నానంటే దేశంలోని మహిళల ఆశీర్వాదమే కారణమని అన్నారు. మోదీ ఇచ్చే ప్రతి హామీలోనూ మహిళలకు కీలక భూమిక ఉంటుందని స్పష్టంచేశారు.

### అవినీతిలో దెందూదొందే

కాంగ్రెస్, ఆప్ పార్టీల అవినీతిపై మోదీ విమర్శలు గుప్పించారు. క్రీడల అభివృద్ధి పేరుతో రెండు పార్టీలు ఢిల్లీ యువతను వంచించాయని ఆరోపించారు. సీడబ్ల్యూజీ స్కామ్‌తో కాంగ్రెస్‌పై పడిన మచ్చ చెరిగిపోదని, స్పోర్ట్ యూనివర్శిటీ ముసుగులో ఢిల్లీ యువత భవిష్యత్తుతో ఆప్‌దా పార్టీ ఆడుకుందని విమర్శించారు. ఇవాల్టి యంగ్ ఇండియా బీజేపీని బలంగా నమ్ముతూ మద్దతిస్తోందని స్పష్టం చేశారు.

### బడ్జెట్‌లో మధ్యతరగతికి స్నేహహస్తం

ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ప్రధానమంత్రి ప్రశంసలు కురిపించారు. ఇది "మధ్యతరగతి వర్గాల మైత్రీ బడ్జెట్" అని, "ప్రజా బడ్జెట్" అని అన్నారు. మధ్యతరగతి వర్గాన్ని గౌరవించి, నిజాయితీగా పన్నులు చెల్లించే వారికి రివార్డులు ఇచ్చే పార్టీ బీజేపీ అని చెప్పారు. కొత్త బడ్జెట్‌తో మధ్యతరగతి ప్రజలకు రోజువారీ అవసరాలు, కొనుగోళ్లు సులభతరమవుతాయని అన్నారు.

### నెహ్రూ, ఇందిరపై చురకలు


ప్రజలు సంపాదించుకునే దానిపై మాజీ ప్రధానులు జహహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ భారీగా పన్నులు వడ్డించే వారని, కానీ తమ ప్రభుత్వం పన్నుభారాన్ని సులభతరం చేసి మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కలిగించిందని వివరించారు. నెహ్రూ హయాంలో ఒక వ్యక్తి రూ.12 లక్షలు సంపాదిస్తే నాలుగోవంతు పన్ను రూపంలో వెళ్లిపోయేదని, ఇప్పుడు ఇందిరాగాంధీ ప్రభుత్వం ఉంటే రూ.12 లక్షలకు సుమారు రూ.10 లక్షలు టాక్సుల్లోకి వెళ్లిపోయేవని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల ఆదాయం అంటే రూ.2.6 లక్షలు పన్నుగా చెల్లించాల్సి వచ్చేదని, కేంద్రం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌తో రూ.12 లక్షల ఆదాయం సంపాదించే వారు పన్ను కట్టనవసరం లేదని (జీరో టాక్స్) వివరించారు.

### కార్యకర్తలకు దిశానిర్దేశం

ఫిబ్రవరి 5వ తేదీ ఎంతో దూరంలో లేదని, బీజేపీ కార్యకర్తలు, శ్రేయాభిలాషులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రతి కుటుంబాన్ని, ఓటరును కలుసుకుని మోదీ అభినందనలు, శాల్యుటేషన్‌ను వారికి చేరవేయాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఢిల్లీని ఆప్‌దా ప్రభుత్వం నుంచి విముక్తి చెప్పాలని కార్యకర్తలందరినీ కోరుతున్నానని, ఫిబ్రవరి 5న బీజేపీకి ఓటు వేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త తమతో ఐదుగురిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు.

# మళ్లీ మాదే విజయం.. ఓటమి భయంతో బీజేపీ గూండాయిజం

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ విజయం తమదేనని ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. ఆప్ చారిత్రాత్మక విజయం దిశగా దూసుకెళ్తుండగా.. బీజేపీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయిందని ఎద్దేవా చేశారు. ఓటమి భయంతో బీజేపీ నేతలు ఢిల్లీలో గూండాయిజం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలపై దాడులు చేస్తున్న బీజేపీ శ్రేణులపై చర్యలు తీసుకోకుండా పోలీసులకు ఆదేశాలు వెళ్లాయని కేజ్రీవాల్ విమర్శించారు. ఢిల్లీలో ఈ విధమైన ఎన్నికలను ప్రజలు ఇంతకుముందు ఎప్పుడూ చూడలేదని కేజ్రీవాల్ అన్నారు. బీజేపీ గూండాయిజానికి వ్యతిరేకంగా అందరం ఏకం కావాల్సిన అవసరం ఉందని ఢిల్లీ ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ గూండాయిజాన్ని దేశం దృష్టికి తెచ్చేందుకు ప్రత్యేక హ్యాష్‌ట్యాగ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ లేదా అధికార యంత్రాంగం దాడులు చేసినా, వేధింపులకు గురిచేసినా ఈ హ్యాష్‌ట్యాగ్ ద్వారా సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ కోరారు. మీకు జరగకపోయినా ఏదైనా ఘటన మీ దృష్టికి వస్తే 'అమిత్ షా గుండాగిరి హ్యాష్‌ట్యాగ్'ను వాడి తమకు సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ సూచించారు. పోలీసులు మీతో తప్పుగా వ్యవహరించినా, అధికారులు లేదా బీజేపీ నేతలు మిమ్మల్ని వేధింపులకు గురిచేసినా హ్యాష్‌ట్యాగ్ ద్వారా తెలియజేయాలన్నారు. అమిత్‌షా ఢిల్లీ ప్రజలపై ఏ విధంగా



గూండాగిరి చేస్తున్నరో దేశం మొత్తం చూస్తున్నదని వ్యాఖ్యానించారు. బీజేపీ మనలను భయపెట్టడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మనం బెదరవద్దని సూచించారు. అంతేగాక, ఢిల్లీ ఎన్నికలకు ముందు మురికివాడల్లో నివసించే, ఆర్థికంగా బలహీనులైన వర్గాల వారి ఓటు హక్కును తొలగించడానికి పెద్ద కుట్ర జరుగుతోందని అర్వింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. అంతేకాదు సర్వెంట్ క్వార్టర్స్, ధోబీ ఘాట్లు, మురికివాడల్లో నివసించేవారి నుంచి తనకు చాలా కాల్స్ వస్తున్నాయని, ఓటర్లకు రూ.3000 చొప్పున ఇస్తున్నారని ఆయన అన్నారు.

### స్వతంత్ర పరిశీలకులను నియమించండి.. ఈసీకి కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికలకు మరో మూడు రోజులే ఉండటంతో పార్టీల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. కార్యకర్తలపై దాడుల ఆరోపణలపై ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల కమిషన్‌కు ఆదివారంనాడు లేఖ రాశారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. న్యూఢిల్లీ నియోజకవర్గానికి స్వతంత్ర పరిశీలకులను నియమించాలని ఈసీని కోరారు. ఆప్ వలంటీర్లకు రక్షణ కల్పించాలని, కార్యకర్తలపై దాడులను నిలువరించడంలో విఫలమైన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని కేజ్రీవాల్ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)కు విజ్ఞప్తి చేశారు. దాడుల ఘటనలకు బాధ్యులైన బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేయాలని కోరారు. శనివారంనాడు రోహిణి ఏరియాలో జరిగిన బహిరంగం సభలో ఆప్ ఎమ్మెల్యే మొహిదర్ గోయల్‌పై దాడి జరిగిందన్నారు. సెక్టార్ 11లోని పాకెట్ హెచ్ నివాసులతో గోయెల్ మాట్లాడుతుండగా ఆయనపై దాడి జరిగినట్టు చెప్పారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో ప్రచారం చేయకుండా ఆప్ కార్యకర్తలపై బీజేపీ వర్కర్లు దాడికి పాల్పడినట్టు రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ సైతం ఎన్నికల కమిషన్‌కు శనివారంనాడు లేఖ రాశారు. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

## ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తిన భక్తులు.. త్రివేణీ సంగమంలో 42 లక్షల మంది పుణ్యస్నానాలు



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. వసంత పంచమి నేపథ్యంలో మహాకుంభ మేళాకు భారీగా తరలివచ్చారు. మూడోది, చివరి అమృత్ స్నాన్ కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు త్రివేణీ సంగమానికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఆదివారం ఉదయం 8 గంటల వరకు 41.90 లక్షల మంది భక్తులు నదీ స్నానాలు ఆచరించినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. ఇక కుంభమేళా ప్రారంభమైన జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 1 వరకు 33.61 కోట్ల మందికిపైగా పుణ్యస్నానాలు చేసినట్లు తెలిపారురు. ఫిబ్రవరి 26వ తేదీ వరకూ కొనసాగే ఈ కుంభమేళాకు 50 కోట్ల మంది హాజరయ్యే అవకాశం ఉందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తున్నది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసింది. కాగా, వసంత పంచమి నేపథ్యంలో భక్తులు హరిద్వార్‌లోని హరి కి పౌరీ వద్ద గంగా నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో చేరుకున్న భక్తులు పవిత్ర స్నానం చేసి గంగమ్మకు హారతి సమర్పించారు.

## "మధ్యతరగతి ప్రజల విన్నపాలను విన్నాం'

రూ.12 లక్షల వరకూ పన్ను మినహాయింపు నిర్ణయం తీసుకోవడం వెనక ప్రధాని నరేంద్ర మోదీ ప్రోత్సాహం ఉందని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు నిర్మలా సీతారామన్. ట్యాక్స్ రిలీఫ్ విషయంలో ప్రధాని మోదీ ముందు నుంచి ఓ క్లారిటీతో ఉన్నారని, అందుకే.. ఇన్‌కమ్ ట్యాక్స్ రిబేట్ ఇవ్వగలిగామని చెప్పారు. అయితే.. ఈ నిర్ణయం తీసుకునే ముందు ప్రధాని మోదీని ఎలా ఒప్పించగలిగారు అని అడగ్గా.. ఆసక్తికర సమాధానం ఇచ్చారు ఆర్థిక మంత్రి. ప్రధాని మోదీ ఎప్పుడూ మధ్యతరగతి గురించే ఆలోచిస్తారని, ఆయనను కన్విన్స్ చేయడానికి పెద్దగా కష్టపడలేదని వివరించారు. కాకపోతే..వేరే రకంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనా..వాటిని చక్కదిద్దగలిగానని అన్నారు. నిజానికి ఈ ట్యాక్స్ శ్లాబ్‌లను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఎప్పటి నుంచో కసరత్తు చేస్తోందని చెప్పారు నిర్మలా సీతారామన్. డైరెక్ట్ ట్యాక్సుల భారాన్ని వీలైనంత వరకూ తగ్గించాలని చూసినట్టు తెలిపారు. ట్యాక్స్ కట్టడాన్ని చాలా మంది ఓ గౌరవంగా భావిస్తున్నారని, వాళ్ల గౌరవానికి తగ్గట్టుగా వ్యవహరించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ సామాన్యుల మనసు తెలుసు కుంటారని, వాళ్ల మాటలు వింటారని అన్నారు నిర్మలా సీతారామన్. అందుకే ట్యాక్స్ మినహాయింపు ఇవ్వగలిగామని వెల్లడించారు. ప్రజల కోసం తీసుకొచ్చిన బడ్జెట్ అని వివరించిన ఆమె..పన్ను తగ్గింపు విషయాన్ని చెప్పగానే ప్రధాని మోదీ అంగీకరించారని అన్నారు. కాకపోతే కొంత మంది బ్యూరోక్రాట్స్‌ని ఒప్పించడానికే చాలా సమయం పట్టిందని తెలిపారు. "మధ్యతరగతి ప్రజల విన్నపాలను విన్నాం" అని స్పష్టం చేశారు. ఈ పన్ను మినహాయింపు గురించి ఆర్థికమంత్రి ప్రకటన చేసిన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బల్ల చరిచారు. ఆమె నిర్ణయాన్ని స్వాగతిస్తూ అభినందించారు. కేంద్రమంత్రులు కూడా ఈ నిర్ణయానికి మద్దతు తెలిపారు. బడ్జెట్ ప్రసంగం ముగిసిన తరవాత ప్రధాని మోదీ ప్రత్యేకంగా నిర్మలా సీతారామన్ దగ్గరకు వెళ్లి అభినందించారు. ఇది ప్రజల బడ్జెట్ అని కితాబునిచ్చారు.

## మావోయిస్టుల కుట్ర భగ్నం



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు, భద్రత దళాల మధ్య భీకర పోరు జరుగుతోంది. అలాంటి వేళ.. మావోయిస్టుల కుట్రను భద్రతా బలగాలు ఆదివారం భగ్నం చేశాయి. బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ బాంబ్‌ను భద్రతా దళాలు గుర్తించి.. వాటిని ధ్వంసం చేశాయి. ఊసూరు – ఆనపల్లి రహదారిలో 25 కేజీల ఐఈడీనీ బాంబ్ డిటెక్ట్ స్క్వాడ్ గుర్తించింది. అనంతరం ఈ ఐఈడీని సీఆర్‌పీఎఫ్ 196 బెటాలియన్ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. మావోయిస్టుల కోసం భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. అందులోభాగంగా ఊసూరు–ఆనపల్లి రహదారిపై ఈ ఐఈడీని గుర్తించాయి. మరోవైపు బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఈ ఘటన స్థలంలో ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. గంగలూరు పీఎస్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు భారీగా సమావేశమైనట్లు నిఘా వర్గాల ద్వారా భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు కూబింగ్ చేపట్టాయి. దీంతో మావోయిస్టులకు పోలీసులు తారస పడ్డారు. దాంతో మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. ప్రతిస్పందనగా పోలీసులు సైతం కాల్పులు జరిపారు. మరోవైపు గత నెల రోజులుగా ఛత్తీస్‌గఢ్‌లో పలు ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటిలో దాదాపు 50 మంది మావోయిస్టులు మరణించారు. ఇంకా చెప్పాలంటే.. జనవరి 16వ తేదీన బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 18 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఆ కొద్ది రోజులకే ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లా కుల్హాడీఘాట్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి ప్రతాప్‌రెడ్డి అలియాస్ చలపతి అలియాస్ జయరాం మృతి చెందారు. ఆయనపై రూ. కోటి రివార్డుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 24 మంది మరణించారు. 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం పకడ్బందీ వ్యూహ రచనతో ముందుకు వెళ్తోంది. ఆ క్రమంలో గతేడాది అంటే..2024లో ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 219 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయని గణాంకాలు స్పష్టం చేశాయి. దేశంలో అన్ని రాష్ట్రాల్లో మావోయిస్టులు తుడిచి పెట్టుకు పోయారు. కానీ ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మాత్రం ఇంకా మావోయిస్టులు అలజడి ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో సైతం మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం నడుం బిగించింది.

## గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలి



**న్యూఢిల్లీ:** కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలని అన్నారు. నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన సురేష్ గోపి ఆదివారం ఢిల్లీలో జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాలు వారు పర్యవేక్షిస్తేనే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని అన్నారు. 'గిరిజన సమాజానికి చెందిన వ్యక్తి మాత్రమే ఆ వ్యవహారాల శాఖ మంత్రి అవుతున్నారు. ఇది మన దేశానికి శాపం. గిరిజన సమాజం వెలుపల నుంచి ఒకరిని వారి సంక్షేమం కోసం నియమిం చాలనేది నా కల. నా భావన. ఒక బ్రాహ్మణుడు లేదా నాయుడు ఆ శాఖ బాధ్యతలు చేపట్టనివ్వండి. గణనీయమైన మార్పు ఉంటుంది' అని అన్నారు. కాగా, అదే విధంగా గిరిజన నాయకులకు ఉన్నత వర్గాల సంక్షేమ శాఖ ఇవ్వాలని సురేష్ గోపి సూచించారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో అలాంటి మార్పు జరుగాలని అన్నారు. అలాగే గిరిజన వ్యవహారాల శాఖను నిర్వహించాలనే తన కోరికను కూడా ఆయన వ్యక్తం చేశారు. ఆ మంత్రిత్వ శాఖను తనకు కేటాయించాలని ప్రధాని మోదీని కోరినట్లు తెలిపారు. అయితే, శాఖల కేటాయింపులో కొన్ని విధానాలు ఉన్నాయని అన్నారు.

మరోవైపు కేరళలోని త్రిస్సూర్ ఎంపీ సురేష్ గోపి చేసిన ఈ వ్యాఖ్యలపై ఆ రాష్ట్రంలో విమర్శలు వెల్లువెత్తాయి. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి బెనోయ్ విశ్వం తీవ్రంగా మండిపడ్డారు. కుల వ్యవస్థపై వ్యాఖ్యలు చేసిన సురేష్ గోపితోపాటు విద్య, సంక్షేమంలో కేరళ వెనుకబడిందని రాష్ట్రాన్ని అవమానించిన కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్‌ను మంత్రి పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## రాజీనామా చేస్తా.. అయోధ్య ఎంపీ సంచలన ప్రకటన



**అయోధ్య:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో 22 ఏళ్ల దళిత యువతి దారుణ హత్య సంచలనమైంది. బాధిత కుటుంబాన్ని కలిసిన సమాజ్‌వాద్ పార్టీ అయోధ్య ఎంపీ అవధేష్ ప్రసాద్ ఈ ఘటనపై ఆదివారంనాడు ఏర్పాటు చేసిన వీడియో సమావేశంలో ఒక్కసారిగా గుక్కపెట్టి ఏడ్చారు. "ఆమెను కాపాడలేకపోయాను, నేను రాజీనామా చేస్తాను" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పక్కనే ఉన్న మాజీ మంత్రి నారాయణ్ పాండే పవన్, ఎస్పీ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ యాదవ్ ఆయనను ఊరడించే ప్రయత్నం చేశారు. మృతురాలి కోసం పోరాడాలని, ఆమెకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దీనికి ఆయన వెంటనే స్పందిస్తూ, ఢిల్లీ వెళ్తాను.. లోక్‌సభలో ప్రధాని ముందు ఈ అంశం లేవనెత్తుతాను, ఆ విషయంలో న్యాయం జరక్కుండే లోక్‌సభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తానంటూ కంటతడి పెట్టారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

### ఏం జరిగింది?

గత గురువారం రాత్రి నుంచి కనిపించకుండా పోయిన దళిత మహిళ ఆ గ్రామానికి 500 మీటర్ల దూరంలోని ఒక కాలువలో మృతదేహంగా శనివారం ఉదయం కనిపించింది. ఆమె కాళ్లు, చేతులు కట్టేసి ఉండటంతో పాటు శరీరంపై పలు చోట్ల లోతైన గాయాలు, ఫ్రాక్చర్లు ఉన్నాయని, కళ్లు తీసేశారని మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనా స్థలి వద్దే జరిగిన దారుణం చూసి మృతురాలి సోదరి, ఇద్దరు మహిళలు స్పృహతప్పి పడిపోయారు. కాగా, శుక్రవారం రాత్రి యువతి కనిపించకుండా పోయినట్టు ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేశామని, మృతదేహం కనిపించడంతో పోస్ట్‌మార్టం కోసం పంపామని, రిపోర్ట్ రాగానే తదుపరి చర్యలు తీస్నుంటామని సర్కిల్ ఆఫీసర్ అషుతోష్ తివారి తెలిపారు. అయితే పోలీసులకు సకాలంలో ఫిర్యాదు చేసినా వారు ఎలాంటి గాలింపు చర్యలు చేపట్టలేదని మృతురాలి కుటుంబసభ్యులు ఆరోపించారు. ఘటనా స్థలికి పెద్దఎత్తున చేరుకున్న గ్రామస్థులు బాధితురాలికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేసుపై విచారణ జరుపుతున్న పోలీసులు బాధ్యులైన వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.

మేలుకలం – సామాజిక చలనం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/1906



# మేం వాళ్లకే భయపడలేదు... ఈ పెద్దిరెడ్డి ఎంత!

-మొదటిపేజీ తరువాయి

వచ్చే ఎన్నికల్లోపు వైసీపీలో ఎవరూ ఉండరని నాగబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక్కడ అందరూ పెద్దిరెడ్డికి భయపడతారు... మీరు కూడా జాగ్రత్త అని కొందరు చెప్పారని నాగబాబు వెల్లడించారు. అయితే... పెద్దిరెడ్డి కాదు... ఇంకే రెడ్డి వచ్చినా తాము భయపడబోమని చెప్పానని తెలిపారు. "పెద్దిరెడ్డికే కాదు... వాళ్ల నాయకుడు జగన్ కు, జగన్ తండ్రి రాజశేఖర్ రెడ్డికే భయపడలేదు... ఇతనెంత! మేం న్యాయంగా, ధర్మంగా ముందుకెళ్లే పవన్ కల్యాణ్ నాయకత్వంలో పనిచేస్తున్నాం... మాకు పెద్దిరెడ్డి కాదు కదా... సుబ్బారెడ్డి, మరో పిచ్చిరెడ్డి వచ్చినా భయపడేది లేదు" అని నాగబాబు స్పష్టం చేశారు.

పెద్దిరెడ్డి భూ దోపిడీకి పాల్పడ్డాడని, తను దోచుకున్న భూముల రికార్డులు లేకుండా మదనపల్లె తహసీల్దార్ కార్యాలయంలో ఫైళ్లు దగ్ధం చేయించాడని ఆరోపించారు. తగలబడిన ఫైళ్లలో చాలావరకు 22ఏ కింద ఉన్న ప్రభుత్వ భూములకు సంబంధించిన పత్రాలేనని సీఐడీ అధికారులు నిర్ధారించారని వివరించారు. కూటమి ప్రభుత్వంలో, తప్పు చేసిన వాళ్లెవరూ తప్పించుకోలేరని నాగబాబు హెచ్చరించారు. శాసనసభ చుట్టుపక్కలకు రావడానికి కూడా వైసీపీ నేతలకు ధైర్యం సరిపోవడంలేదని నాగబాబు ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో మైక్ ఇవ్వడంలేదని వైసీపీ నేతలు అంటున్నారని, సభకు వస్తే కదా మైక్ ఇచ్చేది లేనిదీ తెలుస్తుంది అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి వచ్చి గొంతుక వినిపించాలని ఈ సందర్భంగా జగన్ రెడ్డికి కూడా చెబుతున్నానని అన్నారు.

**పెద్దిరెడ్డి వారిని బెదిరించారు..**

"పెద్దిరెడ్డిని ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే అసెంబ్లీకి ఎందుకు రాలేదు. పెద్దిరెడ్డి ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలి. జగన్ రెడ్డితో పాటు 11మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలి. పెద్దిరెడ్డికి ఇక్కడెవరూ భయపడటం లేదు. పెద్దిరెడ్డి అన్యాయాలు, అక్రమాలు అన్నీఇన్నీ కావు. భూకబ్జాలు చేసి మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో ఫైళ్లను దగ్ధం చేయించారు. తిరుపతిలో చెరువులను ఆక్రమించారు. పాలను తక్కువ ధరకే విక్రయించాలని పాడి రైతులను బెదిరించారు. అటవీశాఖ భూములను ఆక్రమించి ప్రభుత్వ నిధులతో రోడ్లు వేయించారు. వైసీపీలో అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరిని వదలం. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. ప్రజా



సంక్షేమంపైనే దృష్టి పెట్టాం. కాస్త సమయం ఇచ్చి వైసీపీ మాజీ మంత్రుల భరతం పడతాం. వైసీపీ నేతలు పగటికలలు కంటున్నారు. వైసీపీ ఖాళీ అవుతోంది..విజయసాయిరెడ్డి పార్టీ వదిలి వెళ్లిపోయాడు. వచ్చే ఎన్నికల్లోపు ఏ ఒక్కరూ వైసీపీలో ఉండే అవకాశం లేదు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కాకముందే ఏమీ చేయలేదంటూ వైసీపీ నేతలు విమర్శలు చేయడం హాస్యాస్పదం. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నాం. పెన్షన్లను ఎలాంటి ఆటంకం లేకుండా ఇస్తున్నాం. ఎన్డీయే ప్రభుత్వంలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చాం. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ కాకుండా చేశాం. గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాం. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తున్నాం. అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. వైసీపీ నేతలకు కళ్లు కనిపించడం లేదా..? ఏడునెలల్లో మేము చేసిన అభివృద్ధి వైసీపీకి కనిపించలేదా" అని నాగబాబు ప్రశ్నించారు.

"ఈ పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమ ఆస్తులను కూడబెట్టాడు. అన్నిటికన్నా సిగ్గు పడాల్సిన విషయం ఏంటంటే... ఓటర్లు ఓట్లు వేసి గెలిపిస్తే అసెంబ్లీకి వచ్చి నియోజకవర్గ ప్రజల తరఫున నీ గొంతు వినిపించడానికి ధైర్యం చాలని నీకు ఎమ్మెల్యే పదవి దండగ. నీకే కాదు... జగన్ తో కలిపి 11 మంది ఎమ్మెల్యేలు గెలిచి ఉపయోగం ఏముంది? ఎందుకు మీరు శాసనసభకు రాలేకపోతున్నారు?" అంటూ నాగబాబు నిలదీశారు. ఇక, వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడడం మానుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు చూడాలని హితవు పలికారు. "నోటికొచ్చినట్టు వాగే వైసీపీ సన్నాసులకు చెబుతున్నా... వృద్ధులు, వితంతువుల పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇస్తున్నాం. పెంచిన పెన్షన్లను ప్రతి నెల వాళ్ల ఇళ్ల వద్దనే ఇస్తున్నాం. దివ్యాంగులకు రెట్టింపు పెన్షన్లు ఇస్తున్నాం. గత జగన్ ప్రభుత్వం వచ్చిన మొదటి నాలుగు నెలల్లో రూ.250 పెన్షన్ పెంచడం తప్ప వేరే ఏ హామీ అమలు మొదలుపెట్టలేదు" అని నాగబాబు విమర్శించారు. రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు తెచ్చుకున్నామని, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రూ.12 వేల కోట్ల నిధులు సంపాదించుకున్నామని వివరించారు. దీపం పథకం ద్వారా 80 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నామని నాగబాబు తెలిపారు. ముఖ్యంగా, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు పడిన రోడ్లకు రూ.361 కోట్లతో మరమ్మతులు చేయిస్తున్నామని చెప్పారు. గిరిజన గ్రామాలకు రోడ్లు వేయిస్తున్నామని, గిరిజన ప్రాంతాల్లో అత్యవసర వైద్యం కోసం ఫీడర్ అంబులెన్స్ లు ఏర్పాటు చేశామని వివరించారు.

ముఖ్యంగా, మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు... మరోవైపు 6 వేల పోలీసు ఉద్యోగాల నియామకాలకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చెత్త పన్ను, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిందని... ఉచిత ఇసుక అందించడం ద్వారా పేదలపై ఆర్థికభారం తొలగించామని నాగబాబు వివరించారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే జీవో నెం.217, జీవో నెం.144 రద్దు చేశామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రాకతో దాదాపు 20 ప్రముఖ కంపెనీలు రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకు వచ్చాయని, తద్వారా 4 లక్షల మందికి ఉపాధి లభించనుందని తెలిపారు. విశాఖలో టీసీఎస్ డేటా సెంటర్ ద్వారా 10 వేల ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు.

గతంలో లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు.

# ఉత్తరాంధ్రతోపాటు సీమకు అన్యాయం

-మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్ట్ ఎత్తు తగ్గిస్తే ఉత్తరాంధ్రతోపాటు రాయలసీమకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన చెందారు. గత వైసీపీ ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించి.. ఆ దిశగా అడుగులు వేశామని ఈ సందర్భంగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ గుర్తు చేశారు. అలాగే నాడు – నేడు కార్యక్రమం కింద ఎన్నో పాఠశాలలను సైతం అభివృద్ధి పరిచామని వివరించారు. కానీ సంపద సృష్టిస్తామని సీఎం చంద్రబాబు మాటలు ఏమయ్యాయి? సూపర్ సిక్స్ హామీలు ఎక్కడ? అంటూ కూటమి ప్రభుత్వంపై ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ ఏడాదికి రైతు భరోసా, అమ్మకు వందనం లేనట్టే.. మూడు సిలిండర్లకు ఒక సిలిండర్ మాత్రమే ఇచ్చారంటూ చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన విరుచుకు పడ్డారు. అయితే వైఎస్ జగన్ త్వరలోనే ప్రజల మధ్యకు వస్తారని స్పష్టం చేశారు. కానీ ఒక నెల అటు, ఇటుగా



ఆయన ప్రజల మధ్యకు వస్తారన్నారు. అంతే తప్పా.. అందులో ఇబ్బంది ఏమీ లేదన్నారు. గతంలో తాము కేంద్ర ప్రభుత్వానికి అంశాల వారీగా మద్దతు ఇచ్చామని ఈ సందర్భగా ఆయన పేర్కొన్నారు. ఇక స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయమని విశాఖపట్నం వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ఎందుకు చెప్పలేదంటూ చంద్రబాబు ప్రభుత్వాన్ని బొత్స సూటిగా ప్రశ్నించారు. అయితే స్టీల్ ప్లాంట్ కోసం ప్రకటించిన ప్యాకేజీపై తమకు పలు అనుమానాలున్నాయని ముందే చెప్పామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే విజయ సాయి రెడ్డి రాజీనామాపై బొత్స స్పందించారు. వ్యక్తులకు ఆలోచనలు ఉంటాయన్నారు. ఆ ఆలోచన ప్రకారమే వారు చేస్తారని చెప్పారు. ఆ క్రమంలో ఆయన ఆలోచన ప్రకారం విజయసాయిరెడ్డి రాజీనామా చేశారన్నారు. అందులో తప్పేముందంటూ అధికార పార్టీ నేతలకు ఎదురు ప్రశ్నించారు. తన ఉద్దేశంలో విజయ సాయి రెడ్డి రాజీనామా మీద డిస్కషన్ చేయవలసినంత పెద్ద అంశం అయితే కాదని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. ఆయనను తాను కించపరచడం లేదన్నారు. అలాగని తాను పొగడడం లేదంటూ బొత్స సత్యనారాయణ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు.

# టీడీపీ కేడర్‌లో నిస్తేజం

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ పాలిటిక్స్ లో విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా చేసినా ఎన్నడూ లేని సమస్యలను ఆయన ఎదుర్కొంటున్నారు. అదే సొంత పార్టీ క్యాడర్ నుంచే. ఇటీవల తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు కోటికి చేరడంతో సంతోషించే సమయంలోనే మరొక వైపు సోషల్ మీడియాలో సొంత పార్టీ క్యాడర్ పెడుతున్న పోస్టింగ్ లను చూసి టీడీపీ అగ్రనాయకత్వం ఇబ్బందులను ఎదుర్కొంటుంది. 1995 నుంచి ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు. చంద్రబాబు నాయుడు సహజంగా ఏ నిర్ణయమైనా నేతలతో అంటే పొలిట్ బ్యూరో చర్చించి తీసుకుంటారు. ప్రజాస్వామ్య యుతంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన చెబుతారు.. కానీ ఈసారి మాత్రం ఏ నిర్ణయం తీసుకున్నా విపక్ష నేతలు వైసీపీ సోషల్ మీడియా పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా నుంచే ఘాటు కామెంట్స్ వినపడుతున్నాయి. ప్రతి నిర్ణయాన్ని క్యాడర్ పోస్టుమార్టం చేసేస్తుంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ నుంచి వైసీపీ నేతలపై యాక్షన్ లేకపోవడం వరకూ అన్నింటా టీడీపీ కార్యకర్తలు పార్టీ అగ్రనాయకత్వానికి దిశానిర్దేశం చేస్తుంది. ఇంత వరకూ కొడాలి నాని, వల్లభనేని వంశీని ఎందుకు అరెస్ట్ చేయలేదంటూ రోజుకు ఒకసారైనా క్యాడర్ సోషల్ మీడియాలో నిలదీస్తుంది. తమను ఐదేళ్ల కాలంలో ఆ పార్టీ నేతలు అంత ఇబ్బందులు పెట్టినా ఇప్పుడు చూసీ చూడనట్లు వదిలేయడమేంటని నిలదీస్తున్నారు. దీనికి నేతలు సమాధానం చెప్పలేక చేతులెత్తేస్తున్నారు.. ఇక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల విషయాలను కూడా టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు వదిలిపెట్టడం లేదు. ఎవరిమీదనైనా సరే నెగిటివ్ కామెంట్స్ పెట్టేస్తున్నారు. టీడీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే చాలు వెంటనే టీడీపీ సోషల్ మీడియాలో దానికి సంబంధించిన పోస్టింగ్ లు కనపడుతుండటంతో పార్టీ అధినాయకత్వాన్నికలవరానికి గురి చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని పరిస్థితి ఇప్పుడు ఉందని పార్టీ సీనియర్ నేతలే అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గాల్లో జనసేన నేతల జోక్యాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. అలాగే బీజేపీ నేతలను



కూడా టీడీపీ సోషల్ మీడియా వదిలిపెట్టడం లేదు. దీంతో కొన్నిసార్లు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని అంటున్నారు.. మరొక వైపు క్యాడర్ నుంచి బలమైన ఫీడ్ బ్యాక్ వచ్చే అవకాశముందని భావిస్తున్నప్పటికీ తమ సొంత సోషల్ మీడియా ప్రత్యర్థి పాత్ర పోషించడం కొంత ఇబ్బందికరంగా మారింది. చంద్రబాబునాయుడు, లోకేష్ వంటి నేతల నిర్ణయాలను కూడా కడిగిపారేస్తున్నారు. ఉచిత ఇసుక విధానంతో పాటు మద్యం దుకాణాల కేటాయింపు ఇలా ఒక్కటేమిటి అన్ని అంశాలపై సొంత పార్టీనే క్యాడర్ కార్నర్ చేస్తుండటంతో అటు పోస్టింగ్ లను పెట్టేవారిపై చర్యలు తీసుకోలేక, ఇటు వారిని ఆపలేక టీడీపీ నాయకత్వం రాజకీయంగా ఇబ్బందుల పాలవుతుంది. దీంతో క్యాడర్ ను కంట్రోల్ చేయడంపైనే ప్రస్తుతం ఫోకస్ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని టీడీపీ నేతలే అభిప్రాయపడుతున్నారు. మరి లోకేష్ అయినా క్యాడర్ ను కంట్రోల్ లో పెట్టాలని నేతలు కోరుతున్నారు.

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు..

-మొదటిపేజీ తరువాయి

కర్నూలు దిన్నె దేవరపాడు వద్ద ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్‌కు చెందిన భవనాన్ని బృందం పరిశీలించనుందని తెలిపారు. బెంచ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. కాగా.. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం స్థలం, వసతుల అధ్యయనం చేయాలని అధికారులకు కర్నూలు కలెక్టర్ రంజిత్ బాషా అదేశాలు జారీ చేశారు. హైకోర్టుకు కావాల్సిన స్థలం కోసం వసతుల అధ్యయనం చేశారు. అన్ని వసతులు ఉండే స్థలం కోసం అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు అనంతరం జిల్లా కలెక్టర్‌కు అధికారులు నివేదిక ఇవ్వనున్నారు. అయితే శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఈనాటిది కాదు. స్వాతంత్ర్యానికి పూర్వమే 1937 నుంచి సీమ ప్రజల హృదయాల్లో ఉంది. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా దశాబ్దాలుగా స్వప్నంగానే మిగిలిపోయింది. కర్నూలులో 'హైకోర్టు బెంచ్' ఏర్పాటు చేస్తాం అంటూ 'ప్రజాగళం' సభలో చంద్రబాబు హామీ ఇచ్చారు. కూటమి అధికారంలోకి రాగానే కసరత్తు ప్రారంభించారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు కూటమి ప్రభుత్వం లేఖ రాసింది. ఏపీ హైకోర్టు శాశ్వత బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ కేంద్రానికి తీర్మానం పంపడంపై శాసనసభలో ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. లోకాయుక్త , స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ లాంటివి కూడా కర్నూలులో ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది.

## అద్భుతం.. అస్సలు ఊహించలేదు..

## బడ్జెట్‌పై మంత్రి కీలక వ్యాఖ్యలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ మీద సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మధ్యతరగతి వేతన జీవులకు అనుకూలంగా బడ్జెట్ ఉందని, పన్ను చెల్లింపుదారులపై భారం తగ్గించడం శుభపరిణామమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌పై బడ్జెట్‌లో వరాల జల్లు కురవడాన్ని అంతా మెచ్చుకుంటున్నారు. తాజాగా బడ్జెట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు ఏపీ చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్. వార్షిక పద్దు అద్భుతమని.. ఇలాంటి బడ్జెట్‌ను అస్సలు ఊహించలేదన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**కేంద్ర సాయం భేష్**

'ఎమ్ఎస్ఎమ్ఈ కోసం బడ్జెట్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం హర్షణీయం. పరిశ్రమల కోసం ప్రోత్సాహకాలు ఇచ్చిన కేంద్రానికి ధన్యవాదాలు. బడ్జెట్‌లోని అంశాలు మధ్యతరగతి ప్రజల అభివృద్ధికి తోడ్పడుతాయి. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును పూర్తిగా పక్కనబెట్టింది. ప్రస్తుత ప్రభుత్వం పోలవరాన్ని పరుగులు పెట్టిస్తోంది. ఓర్వకల్లు, కడప, శ్రీ సిటీ అభివృద్ధి కోసం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించారు. స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు ఇస్తోంది. కేంద్రం నుంచి రాష్ట్రానికి మంచి సహకారం అందుతోంది. రాష్ట్రం అడిగిన అన్ని అంశాలు కేంద్రం నుంచి వస్తున్నాయి. 22 మంది ఎంపీలు ఉన్న గత వైసిపి ప్రభుత్వం ఏం సాధించింది? వాళ్ల హయాంలో విద్యావ్యవస్థకు ఎంతో అన్యాయం జరిగింది. బొత్స హయాంలో విద్యా వ్యవస్థ ఎంత నిర్వీర్యమైందో అందరికీ తెలుసు. వైసిపి హయాంలో మాటలు చెప్పారు తప్ప పనులు కాలేదు' అంటూ సీరియస్ అయ్యారు మంత్రి కొండపల్లి.

## బీజేపీని గెలిపించాలి

-మొదటిపేజీ తరువాయి

అనంతరం చంద్రబాబు నాయుడు ఢిల్లీలో ఎన్నికల ప్రచారం బిజెపికి మద్దతుగా చేయనున్నారు తెలుగువారి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చంద్రబాబు నాయుడు ఏపీ ముఖ్యమంత్రి ప్రచారం కొనసాగుతుంది

## మౌనంగానే వ్యూహాలు రచిస్తున్న జగన్

**కడప :** మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఎక్కడున్నారు. చాలా మంది రాష్ట్ర ప్రజలకు, కొందరు వైసీపీ ఫ్యాన్స్ కి సైతం జగన్ నిన్నటి వరకూ లండన్ పర్యటనలోనే ఉన్నారని తెలియదు. ఎన్నికల తరువాత జగన్ చాలా అంటే చాలా సైలెంట్ కావడమే అందుకు కారణం. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ అనుకున్నారో... లేదో వై నాట్ 175 అన్న ఆయనకు కేవలం 11 సీట్ల తీర్పు నుంచి ఇంకా కోలుకోన్నారో లేదో. ఏదో అడపా దడపా ప్రెస్ మీట్లు పెట్టడం తప్ప ఆయన ఈ 7 నెలల కూటమి పాలనపై పెద్దగా స్పందించిందేమీ లేదు. జగన్ అసమర్థతనో, ఆయన వైఫల్యాలు అంటూ ప్రశ్నించడం కాదు. ప్రజాసామ్యంలో ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించడం, హామీల అమలుపై పోరాటం చేసేందుకు ఓ బలమైన ప్రతిపక్షం కావాల్సిన అవసరం ఉందని దానర్థం. ఈ ఆరేడు నెలల కాలంలో వైసీపీ అధినేత జగన్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. అత్యంత ఆప్తులు అనుకున్న వాళ్లంతా ఒక్కొక్కరుగా పార్టీకి దూరం అయిపోతున్నారు. కొందరు పదవీ కాంక్షతో టీడీపీ, జనసేనల్లో చేరితే.. మరికొందరు కూటమి ప్రభుత్వంలో చేరి సైలెంట్ అయిపోయారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాటల దాడి చేసిన గుడివాడ కొడాలి నాని శీతాకాల సుప్తావస్థలో ఉన్నారా అనిపిస్తుంది. మరోవైపు మాజీ మంత్రి పేర్ని నాని పీడీఎస్ బియ్యం స్కామ్ లో లాక్ అయిపోయారు. మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, ఆర్కే రోజా మాట్లాడితే భారీ ట్రోలింగ్ ను ఎదుర్కోవాల్సి వస్తోంది. అన్నింటికంటే పెద్ద షాక్ ఈ వారం తగిలింది. పార్టీలో నెంబర్ 2 గా ఉన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీనే కాదు రాజకీయాలనే వదిలేశారు. పార్టీలో ఉన్న ఒక్క సీనియర్, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మాత్రం తన అనుభవంతో మండలిలో ఏదో విధంగా వైసీపీ బండిని లాక్కొస్తున్నారు. ప్రతిపక్షం హోదా ఇవ్వలేదు కాబట్టి అసెంబ్లీలో వైసీపీ ప్రాతినిధ్యం ఏమాత్రం కనిపించడం లేదు.పరిస్థితి ఇలా ఉంటే... సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చేస్తాం అన్నవన్నీ చేసేస్తాం అని చెప్పే పరిస్థితులు లేవు. రీసెంట్ ఎగ్జాంపుల్స్ రెండు పరిశీలిస్తే.. దావోస్ సదస్సు లో పెట్టుబడులే లేకుండా ఉత్తి చేతులతో సీఎం చంద్రబాబు , ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తిరిగొచ్చినా ఇదేంటని ప్రశ్నించే నాథుడే లేడు వైసీపీలో. జగన్ లండన్ లో ఫ్యామిలితో టైమ్ స్పెండ్ చేస్తుంటే... మాట్లాడటానికి నోరెత్తిన గుడివాడ అమర్నాథ్ ని దావోస్‌లో –5 డిగ్రీలంటూ కూటమి నాయకులు ఆడేసుకున్నారు. ఇక నగరి ఆర్కే రోజా సంగతి సరేసరి. ఆవిడ చిత్రంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు వెళ్లలేదు దావోస్ కి అని క్వశ్చన్ చేశారు. రూరల్ డెవలప్మెంట్, అటవీ శాఖ మంత్రి దావోస్ కి వెళ్లి పెట్టుబడులు తీసుకురావాలంట. ఇట్స్ ఓకే. రెండో ఉదాహరణ చంద్రబాబు మూడునాలుగు రోజుల క్రితం సైలెంట్ గా ఓ ప్రెస్ మీట్ పెట్టారు. నీతి ఆయోగ్ ఫిస్కల్ హెల్త్ రిపోర్ట్ ఇచ్చింది. అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాల హెల్త్ ఎంత బాగుంది ర్యాకింగ్ చేస్తే 18 రాష్ట్రాలు ఉంటే అందులో ఏపీ ఏకంగా 17వస్థానంలో ఉంది. మన కంటే మంచి పొజిషన్ లో బీహార్ కూడా ఉంది. మన పరిస్థితే దారుణం గతే ఐదేళ్ల కాలంలో వైసీపీ చేసిన విధ్వంసానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు చంద్రబాబు. పనిలో పనిగా మేం ఇస్తామన్న ప్రభుత్వ పథకాలు అమలు చేయటానికి వీలు లేనంత స్థాయిలో ఈ అప్పుల భారం మీద పడింది కాబట్టి పథకాల అమలు సాధ్యపడటం లేదు అన్నారు. చంద్రబాబు ఆ డైలాగ్ వేసింది సూపర్ సిక్స్ అమలు చేయటం మా వల్ల కాదు అనా...ప్రస్తుతానికి కాదు అనా...క్వశ్చన్ చేసే నాధుడే లేడు వైసీపీలో. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఫర్ఫెక్ట్‌గా రన్ అవ్వాలంటే బలమైన ప్రతిపక్షాలు ఉండాలి. మాకు అసెంబ్లీలో అపోజిషన్ రోల్ ఇవ్వండో అని 11 సీట్లతోనే హోదా పేచీ పెట్టిన జగన్...అసెంబ్లీకి వెళ్లటం మానుకున్నారే కానీ...తనకు బలమైన మరో దారి ఉందని ఎందుకు మర్చిపోయారో తెలియటం లేదు. ఇన్ ఫాక్ట్ అర్థం కావటం లేదు. జగన్ గ్రాఫ్ చూస్తే రాష్ట్ర విభజన పూర్తై ఇక్కడ పాలన ప్రారంభించే టైమ్ కి ఆయన పార్టీ కి అంతకు ముందు ఉన్న చరిత్ర కేవలం ఇద్దరు. వాళ్లమ్మ పులివెందుల ఎమ్మెల్యే, ఆయన కడప ఎంపీ అంతే. అక్కడ నుంచి మొదలైన వైసీపీ ప్రస్థానం.. 2014లో కీలక ప్రతిపక్ష పాత్ర పోషించి 2019 వచ్చేసరికి 151 సీట్లు గెల్చుకుని చరిత్ర సృష్టించే స్థాయికి ఎదిగింది. ఎవరు అవునన్నా కాదన్నా అదంతా జగన్ చరిష్మానే.టీడీపీలో లాగా వైసీపీకి లీడర్లు ఉండరు. ఉండే వాళ్లంతా జగన్ ఫోటో పట్టుకుని గెలిచిన వాళ్లే. సీమలో పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి... ఉత్తరాంధ్రలో బొత్స సత్యనారాయణ లాంటి వాళ్లు తప్ప ఇంకెవ్వరూ జగన్ కు చెప్పకుండా మాట కూడా మాట్లాడలేని పరిస్థితి. ఆ స్థాయిలో వైసీపీపై జగన్ పట్టుంటుంది.

# గిరిజన కుటుంబానికి న్యాయం చేయాలి

## లేనిపక్షంలో ఎస్సీ ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు

### గిరిజన సంఘాల ఐక్యవేదిక నేత పొట్లూరి

**నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 2**

గిరిజన కుటుంబానికి స్థానిక తహసిల్దార్ సహకరించాలని లేనిపక్షంలో తాము ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి తెస్తామని మైదానం ప్రాంత గిరిజన సంఘాల ఐక్యవేదిక నేత పొట్లూరు శ్రీనివాసులు హెచ్చరించారు సైదాపురం మండలం కమ్మ వారి పల్లి గిరిజనుడు యా ట గిరి శివయ్య,సర్వే నంబర్ 793 లో వొక ఏకరం పోరంబోకు భూమిని గత 16 సంవత్సరములుగా నిమ్మకాయల తోట సాగుచేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. శివయ్య తో పాటు కొంతమంది బీసీ కులాల వారు కూడా పోరంబోకు భూమిని సాగుచేసుకుంటున్నారు.అదే క్రమములో ఈ మధ్య కాలములో కమ్మవారి పల్లి భూస్వామి. మండలంలోని రెవెన్యూ అధికారులను అడ్డం పెట్టుకొని శివయ్య కు నోటీసు లు ఇప్పించి శివయ్య సాగు చేసుకుంటున్న భూమిలోకి ప్రవేశించకుండా చేయడంతో నిమ్మకాయల చెట్లు నీరు లేక ఎండి పోయె పరిస్థితి రావడం తో దిక్కు తోచని యాట గిరి శివయ్య ఆత్మహత్యకు పాల్పడటం కుటుంబ సభ్యులు నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి ప్రాణాలు కాపాడినారు. ఒక వేళ శివయ్య ప్రాణాలు పోయి వుంటే శివయ్య కుటుంభం రోడ్డున పడేది.భూస్వాములకు రాజకీయ నాయకుల మధ్య అమాయకులైన యానాదులు బలి ఐపోతున్నారు.భూస్వామి గిరిజనుల పైకి దళితులను ఉంగొల్పి , అధికారులను, గిరిజనులను భయపెట్టి తన పనులు చక్కబెట్టుకుంటున్నారు.ఈ క్రమములో సైదాపురం తహశీల్దారు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తల వొగ్గి అమాయకులు ఏ ఆదరణ లేని యానాధులకు వారు సాగు చేసుకుంటున్న భూమిలోకి ప్రవేశించకుండా గిరిజనులకు మాత్రమే నోటీసులు ఇచ్చి మిగిలినవారికి నోటీసులు ఇవ్వకుండా ,తహశీల్దారు సైదాపురం చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.అసలు వాస్తవాలు దాచిపెట్ట వలసిన అవసరం ఏమిటి అని మేము ప్రశ్నిస్తున్నాము.తహశీల్దారు భూములను చూడకుండానే వారిని విచారించకుండా నోటీసులు ఎలా ఇస్తారు? అని ప్రశ్నించారు.గిరిజనులకు న్యాయం చేయని పక్షంలో ఈ విషయములో ఉన్నత అధికారులను,సిఎం గారిని కలిసి సైదాపురం మండలములో గిరిజనుల పరిస్థితి వివరించడంతో పాటు నేషనల్ ఎస్టి కమిషన్ ,రాష్ట్రములోని ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకొని వెళ్లి యానాదులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరిస్తూ ,తహశీల్దారు తగు చర్యలు తీసుకొని గిరిజనులపై జరిగే దౌర్జన్యాలను ఆపాలని కోరుతున్నాము.ఈరోజు విచారణలో చచ్చుల ప్రసాద్,దాసరి శరవణ ఏలూరు బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.



# కలశ స్థాపన అగ్ని ప్రతిష్ట హెూమము

**కాణిపాకం ,ఫిబ్రవరి 2 స్వర్ణసాగరం**



కలిసే స్థాపన అగ్ని ప్రతిష్ట హెూమము. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం ఆలయం నందు గల శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయమును దాతల చే పునర్నిర్మాణము చేపట్టుతున్నందున శనివారం రెండవ రోజు బాలలయము పూజల్లో భాగంగా ఉదయం మరియు సాయంత్రం విశ్వక్సేన ఆరాధన, మూలమూర్తికి నవకలశస్నపనం, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట హెూమము, బాలాలయ స్వామివారికి ఛాయాదివాసం, పుణ్యాహప్రోక్షణం, హనుమంత హెూమం, మొదలగున పూజలు వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, బాలాజీ నాయుడు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# “కేంద్ర బడ్జెట్ ఎక్సలెంట్”



### సర్వేపల్లి జనసేన పార్టీ సమన్వయ నేత సురేష్ నాయుడు

**వెంకటాచలం స్వర్ణసాగరం ఫిబ్రవరి 2**

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎక్సలెంట్ అని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పేర్కొన్నారుఆదివారం మీడియా సమావేశం నిర్వహించి బడ్జెట్ ప్రయోజనాలను వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో 20047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల చెంతకు చేరే సంకల్పంతో 2025 – 26ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపొందించడం జరిగిందన్నారు, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మహిళలు మధ్యతరగతి యువత సంక్షేమం దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు రూ 10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడం పట్ల సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలకు భరోసా కల్పించడం జరిగిందన్నారు రూ 12 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు ఉద్యోగ వర్గాలకు లాభం చేకూరింది అన్నారు రాష్ట్ర అభివృద్ధికి ఈ బడ్జెట్ ఎంతో ప్రయోజనమని తెలిపారు

# విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఆస్థాన మండపం ఫుల్



**కాణిపాకం ,ఫిబ్రవరి 2 స్వర్ణసాగరం**

విద్యార్థులు వారి తల్లిదండ్రులు తో ఆస్థాన మండపం ఫుల్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం ఆస్థాన మండపం నందు శనివారం శ్రీ పంచమి (వసంత పంచమి) సందర్భంగా అధిక సంఖ్యలో సామూహిక అక్షరాభ్యాసం 250 మంది టికెట్లు తీసుకుని అక్షరా భ్యాసలు నిర్వహించడం జరిగింది, ఆస్థాన మండపంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కిటకిటలాడినది, శనివారం మరియు నేడు పంచమి ఉండడంతో నేడు కూడా అక్షరాభ్యాసాలకు అధిక సంఖ్యలో విచ్చేయనున్నారు,

# విష్ణు కార్స్ సీఈఓ శ్వేత కి పుట్టినరోజు సందర్భంగా స్వామివారికి పాలాభిషేకం



### పాలాభిషేకం నిర్వహించిన విష్ణు కార్స్ మేనేజర్ తిరుమల హరినాథ్

**కాణిపాకం ,ఫిబ్రవరి 2 స్వర్ణసాగరం**

విష్ణు కార్స్ సీఈవో శ్వేత పుట్టినరోజు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు. ఆదివారం కాణిపాకం విష్ణు కార్స్ సీఈఓ శ్వేత జన్మదినం సందర్భాగంగా విష్ణు కార్స్ మేనేజర్ తిరుమల హరినాథ్ స్వామివారి కి మహా హారతి మరియు పాలాభిషేకం ప్రత్యేక పూజలు చేపించారు. ఈ కార్యక్రమం లో విష్ణు కార్స్ మేనేజర్ తిరుమల హరినాథ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భర్త నుండి విముక్తి కావాలి తనకు విడాకులు ఇప్పించాలని భార్య వేడుక

### భర్త సురేందర్ ఇంటి ముందు భార్య మానస ఆందోళన

**స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 02**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామంలో భర్త ఇంటి ముందు భార్య ఆందోళన చేపట్టింది. బాధితురాలు మానస తెలిపిన వివరాల ప్రకారం రాజోలు గ్రామానికి చెందిన సురేందర్, అనే వ్యక్తితో తనకు మూడేళ్ల క్రితం వివాహం జరిగిందన్నరు.వారి కాపురం మూడు నెలల పాటు సజావుగా సాగింది అని అనంతరం అధిక కట్నం తేవాలంటూ మానసను తన భర్త,అత్త, వేధింపుల గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బాత్రూం, బెడ్రూంతో పాటు ఇంటి చుట్టూ సీసీ కెమెరాలు పెట్టి తనను మానసికంగా వేధింపులకు గురి చేశారని ఆరోపణలు చేశారు. అత్తారింటి వేధింపులతో పాటు భర్త వేధింపుల పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని ఆమె చెప్పారు. పోలీసులు వారికి కౌన్సిలింగ్ చేసినప్పటికీ భర్త ప్రవర్తనలో మార్పు రావడంలేదని వివాహేత ఆవేదన వ్యక్తం చేసింది. వారి వేధింపులు తాళలేక మానసికంగా తట్టుకోలేక ఆత్మహత్య ప్రయత్నం కుడా చేశానని ఆమె తెలిపారు. భర్త పెట్టే టార్చర్ తట్టుకోలేకపోతున్నానని తనకు విడాకులు కావాలని పెద్ద మనుషుల ద్వారా సురేందర్ ను అడగగా, పెద్ద మనుషుల్లో కాదు కదా కోర్టు ద్వారా కుడా తనకు విడాకులు ఇవ్వనని ఆమె మానసికంగా ఇలానే చావాలని అందరి ముందు చెప్పుకుంటూ మానసికంగా ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆమె కన్నీరు మున్నేరుగా విలపించారు. అత నితో కాపురం కష్టంగా ఉందని భర్త నుండి తనకు విముక్తి కావాలని తనకు చట్టరీత్యా విడాకులు ఇప్పించేలా అధికా రులు చొరవ తీసుకోవాలని వివాహిత వేడుకుంటుంది



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# “సోమిరెడ్డి” గిరిజన ‘గోడు’ వినండి’ గూడు’ కల్పించండి



### రవీంద్రపురం గిరిజనుల మొర

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 2**

సర్వేపల్లిశాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి రవీంద్రపురం కాలువ అంచున జీవనం సాగిస్తున్న గిరిజనులు ప్రధానంగా చల్లా యానాదులు తమకు శాశ్వత గృహ వసతి కల్పించాలని అతిదీనంగా వేడుకుంటున్నారు వారు తమ గోడును ఆదివారం మీడియా దృష్టికి తెచ్చారుఇటీవల వర్షాకాలంలో తమ ఇబ్బందులను గమనించి స్థానిక టిడిపి నేత వీరబోయిన గంగాధర్ తమను ఆదుకున్నట్లు తెలిపారుగిరిజనుల క్షేమం కోసం విశిష్ట కృషి చేస్తున్న సోమిరెడ్డి గిరిజన కుటుంబాల సమస్యలను గమనించి తమకు శాశ్వత గృహ నిర్మాణం మౌలిక వసతులు కల్పించి ఆదుకోవాలని కోరారు.

# లోక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విశేష స్పందన




**వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 02**

అస్రా కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో డా.అరుణ్ సుభాష్ రెడ్డి, ఆధ్వర్యంలో వరదయ్యపాలెం ఎస్ఎల్ ఆసుపత్రి,డా.లోకేశ్వరి సౌజన్యము తో,వరదయ్యపాలెం ,గోవర్ధనపురం లోని లోకా ఫౌండేషన్ ధ్యాన మందిరం వద్ద,ఉచిత కంటి వైద్య శిబిరం. విశేష స్పందన ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ ఉచిత కంటే వైద్య శిబిరముకు సుమారు వందమందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు వచ్చిన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు ఆపరేషన్ చేసుకునే వరకు అన్ని పరీక్షల అనంతరం కంటి ఆపరేషన్ ఉంటుందని డాక్టర్ అరుణ్ సుభాష్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా పూతలపట్టు ఐటిడిపి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ జన్మదిన వేడుకలు



**ఐరాల ,ఫిబ్రవరి 2 స్వర్ణ సాగరం**

పూతలపట్టు నియోజకవర్గం ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్ జన్మదిన వేడుకలు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ మరియు జనసేన నాయకులు ఎం. మహేష్ స్వేరో ఆధ్వర్యంలో కానిపాకంలో ఘనంగా జరిగాయి. ఎన్నికల ముందు నుండి పూతలపట్టు నియోజకవర్గంలో టిడిపి విజయానికి అలుపెరుగని కృషి చేసి విశిష్ట సేవలు అందించిన ప్రమోద్ కృషిని శాసనసభ్యులు మురళీమోహన్ ప్రత్యేకంగా అభినందించారు. తెలుగుదేశం పార్టీకి విశిష్టంగా ప్రచారం రావడానికి ఐటీడీపీ చాలా కీలకమని అందులో పూతలపట్టు నియోజకవర్గం లో కమిటెడ్ మరియు కీలక వ్యక్తి ప్రమోద్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాణిపాక మాజీ సర్పంచ్ మధుసూదన్, ఐటిడిపి అధ్యక్షులు సొప్ప నాని,సతీష్,యువరాజ్,అజిత్, బాలు, శ్రీకాంత్,జయచంద్ర,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్త దానం చేసిన యువత...

స్వర్ణ సాగరం కుప్పం న్యూస్ ఫిబ్రవరి 2 :



చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి ప్రాంతానికి చెందిన మునెమ్మ కుప్పం పి ఈ ఎస్ వైద్య కళాశాల నందు చికిత్స పొందుతున్న సమయంలో ఆమెకు రక్తం అవసరమని వైద్యులు తెలిపారు. ఆమె బంధువులు కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ ను సంప్రదించగా ఆయన ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థులతో సంప్రదించగా ముగ్గురు మందివి విద్యార్థులు రక్తదానానికి ముందుకు వచ్చారు. అందులో గుడుపల్లి మండలం పెద్ద శెట్టిపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రాఘవ్ అను విద్యార్థి ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోగి బంధువులు రక్తదానానికి ముందుకు వచ్చిన వెంకట్ రాఘవ్ ను, హరీష్ ను, అభినందిస్తూ, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలో సర్వమత ప్రార్దనలు



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 2

మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యురాలు గంపల మంజుల మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు అనంతరం ఆశ్రమ స్థలదాత పోనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము మరియు నూలుమాల వేశారు. అనంతరం స్కూల్ పిల్లలకు మహాత్మా గాంధీ యొక్క జీవిత విశేషాలు గురించి తెలియజేశారు అనంతరం తినుబండాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా దళిత సత్ర సాధన సభ



ఐరాల ఫిబ్రవరి 2 స్వర్ణ నగరం

ఐరాల మండల పరిధిలోని కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం చంద్రప్రభ ఉభయ దారులు అందరూ కలిసి ఆదివారం దళిత సత్ర సాధన కొరకు అగరంపల్లి హైస్కూల్ మైదానం నందు బహిరంగ సభ ఏర్పాటు చేశారు.ఈ బహిరంగ సభలో 14 గ్రామాల ఉభయదారులందరూ,గ్రామ పెద్దలు,నాయకులు,యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు 30 సంవత్సరాలుగా పరిష్కారం కానీ సమస్యని స్థానిక పూతలపట్టు శాసనసభ్యులు ప్రత్యేక చొరవతో ఇప్పుడు పరిష్కార దిశగా అడుగులు వేయబోతున్నారని దానికి ఉభయదారులందరూ ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు. అతి త్వరలో కానిపాకంలో దళిత సత్రం ఏర్పాటు జరుగుతుందని కార్యక్రమాలు నిర్వహికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 14 గ్రామాల చంద్రప్రభ వాహన ఉభయదారులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు,మహిళలు మరియు యూత్ విరివిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాకారుల బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ప్రజా ఫిర్యాదుల వేదికను సద్వినియోగం చేసుకోండి




కడా పీడి వికాస్ మరమత్

స్వర్ణసాగరం కుప్పం న్యూస్ ఫిబ్రవరి 2 :

కుప్పం పట్టణంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కడా పీడి వికాస్ మరమత్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి మూడవ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కడా పీడి ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా పీడి దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు.

# జర్నలిస్టు హక్కుల సాధనకై ఏపీడబ్ల్యూజేఎఫ్ సమిస్టి గా పోరాటాలకు సిద్ధం...

చిత్తూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి2

రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) పోరాటాలకు సిద్ధంగా ఉందని రాష్ట్ర నాయకుడు కవరకుంట్ల జయరాజు తెలిపారు. ఆదివారం చిత్తూరు నగరంలోని రెవెన్యూ భవన్ లో చిత్తూరు జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల భద్రత కోసం మీడియా కమిషన్ ను ఏర్పాటు చేసి ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే జర్నలిస్టులను వర్కింగ్ జర్నలిస్ట్ లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు జిల్లా రాష్ట్ర స్థాయిలో దాడులు నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు జర్నలిస్టుల ఐక్యత వారి హక్కుల పరిరక్షణ కోసం చిత్తూరు లో ఫిబ్రవరి చివరి వారంలో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చల్లా జయచంద్ర అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కోశాధికారి అక్రమ్ నిర్వహించారు ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా గౌరవాధ్యక్షుడు సాటి గంగాధర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గిరి శేఖర్, కోశాధికారి కృపానంద రెడ్డి, చిత్తూరు జిల్లా నియోజకవర్గ అధ్యక్షుడు ఆలకుంట కేశవులు ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల జర్నలిస్టు ప్రతినిధులు, నియోజకవర్గ కమిటీ అధ్యక్ష ,కార్యదర్శులు పాల్గొన్నారు.




# హెడ్ కానిస్టేబుల్ సోమేశ్వరరావు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు

కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి గంగాధర్



స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 02

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్ లో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సోమేశ్వరరావు, తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందారు.ఆయన స్వస్థలమైన దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి గంగాధర్ సోమేశ్వరరావు పార్థివ దేహానికి సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు.వారి వెంట మండల కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ బత్తుల రాజు, మైనారిటీ యూత్ ప్రెసిడెంట్ అస్వాక్,మండల కాంగ్రెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ సపావత్ శ్రీధర్, బూరుగుపాడు కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి రామారావు, మాజీ వార్డు మెంబెర్ నజీర్ పాషా, ఉన్నారు.

# తిరుపతి ఏ 1 క్యాటరింగ్ ప్రారంభించిన జూబేర్ హయాత్ ఖాదరీ

రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 02



తిరుపతి చింతలచేను రామ తులసీ కళ్యాణ మండపం సమీపాన నూతనంగా ఏ 1 క్యాటరింగ్ సర్వీసెస్ ప్రారంభోత్సవ వేడుకలో రేణిగుంట మిరియాల బాబా గౌసియా ఆశ్రమం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్, ఆం.ప్ర మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ ప్రారంభించారు. పీఠాధిపతి జూబేర్ హయాత్ ఖాదరీ మాట్లాడుతూ ఏ వన్ క్యాటరింగ్ అధినేత ఎస్ మస్తాన్ కి ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏ వన్ క్యాటరింగ్ యాజమాన్యం గత 20 సంవత్సరాలుగా తిరుపతి పరిసర ప్రాంత ప్రజల వారికి ప్రతి శుభ కార్యాలుకి రుచికరమైన, ఆరోగ్యదాయకమైన వంటకాలని సప్లై చేస్తూ ప్రజల మన్ననను పొందినట్టు తెలిపారు. వీరి కృషిని గుర్తిస్తూ ఎస్ మస్తాన్ కు డాక్టరేట్ పదవిని వరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, గుండాల గోపినాథ్ – రాయలసీమ రంగస్థల చైర్మన్, అబ్దుల్ కలామ్ ట్రస్ట్ అధినేత తాజుద్దీన్, ఆం.ప్ర స్టేట్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కోశాధికారి అబ్దుల్ రెహమాన్ షరీఫ్, ఆం.ప్ర మాషయక్ అసోసియేషన్ రేణిగుంట మండల కోశాధికారి రైటర్ మహబూబ్ బాషా, సుభాన్, తిరుపతి ఫాన్సీ షాపు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత శాఖ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా 56వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు



కనిగిరి స్వర్ణ సాగరం ఫిబ్రవరి 02:

కనిగిరి లోని మానవత శాఖ ఆధ్వర్యంలో మంటెస్సోరి స్కూల్ నందు ప్రకాశం జిల్లా 56 వ ఆవిర్భవా దినోత్సవాన్ని ఘనంగా జరపడం జరిగినది. ఈ సందర్భంగా టంగుటూరు ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది. అలాగే ప్రకాశం పంతులు గురించి ప్రకాశం జిల్లా లో గల పలు ప్రాంతాలు వాటి గొప్ప తనం గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో మానవతా చైర్మన్ సోమి శెట్టి శ్రీనివాసులు, ప్రెసిడెంట్ తనిగిండాలా శ్రీనివాసరెడ్డి, కోశాధికారి వాగిచర్ల వెంకటేశ్వర్లు, పిచ్చి రెడ్డి, పసుపులేటి అరుణధర్, ఉమాకాంత్, రమణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి,వంశీకృష్ణ, బొగ్గర పు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. దినోత్సవాన్ని ఘనంగా జరపడం జరిగినది. ఈ సందర్భంగా టంగుటూరు ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది. అలాగే ప్రకాశం పంతులు గారి గురించి మరియు ప్రకాశం జిల్లా లో గల పలు ప్రాంతాలు వాటి గొప్ప తనం గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో మానవతా చైర్మన్ సోమి శెట్టి శ్రీనివాసులు, ప్రెసిడెంట్ తనిగిండాలా శ్రీనివాసరెడ్డి, కోశాధికారి వాగిచర్ల వెంకటేశ్వర్లు, పిచ్చి రెడ్డి, పసుపులేటి అరుణధర్, ఉమాకాంత్, రమణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి,వంశీకృష్ణ, బొగ్గర పు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యము, సమన్వయంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయి



ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 02:

ధర్మవరం, ఐక్యమత్యము సమన్వయముతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ధర్మవరం చేనేత నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజయవాడలో ఏర్పాటుచేసిన ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ సమావేశంలో వారు పలు విషయాల పై చర్చించారు. అనంతరం ధర్మవరం చేనేత నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన మన సమస్యలు పరిష్కారం కావని, రాజకీయాలకు అతీతంగా అందరం ఐక్యమత్యంతో సమస్యను పరిష్కరించుకునే దిశలో ముందడుగు వేయాలని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి చేనేత సమస్యలను పరిష్కరించే దిశలో నిరంతర ప్రక్రియగా పోరాడినప్పుడే సమస్యలు సులభతరంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఇటీవలే ధర్మవరంలో చేనేత వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరించడానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాదు రాజకీయాలు కతీతంగా సన్మానించడం జరిగిందని, ఆ సభలోనే కేవలం చేనేత వ్యాపారస్తుల, చేనేత సమస్యలపై ఐక్యంగా ఉంటూ ఏపీలోని ప్రతి జిల్లాలో కూడా సమస్యలపై పోరాడు పోరాడుతూ ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లాలని తెలిపారు. చేనేతల వృత్తిలో మనము ఉన్నాము కాబట్టి మన సమస్యలను మనం పరిష్కరించే విధంగా ప్రణాళికలు తయారు చేసుకొని, ప్రభుత్వ సహాయాన్ని పొందినప్పుడే అందరికీ న్యాయం తో పాటు జీవనాధారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, పరిసే సుధాకర్, గడ్డం శ్రీనివాసులు, గుద్దిటి రాము, జయశ్రీ, గిర్రాజు రవి, గుండా పుల్లయ్య, బీరే శ్రీనివాసులు, నీలూరి శ్రీనివాసులు, చెలిమి శివరాం, ఉడుగుండ్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన వివిధ పార్టీల నాయకులు

అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి. 2

మండల కేంద్రమైన అమరాపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్సీ మడకశిర నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి సమక్షంలో హేమావతి పంచాయతీకి చెందిన గుణహళ్లి గ్రామంలోని కాంగ్రెస్ వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో ఆదివారం చేరారు. హేమావతి పంచాయతీ గుణహళ్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ హనుమంతరాయప్ప, ఎం ఆర్ తిప్పేస్వామి, హనుమం తరాయ, మారే గౌడ్,: పాల్లెదర్ హనుమంతరాయప్ప, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి కృష్ణమూర్తి, ఈరన్న, వీరాపురం గ్రామానికి



చెందిన వైకాపా నాయకులు చెన్నప్ప, హరీష్ తదితరులు మాజీ ఎమ్మెల్యే సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు వీరికి పసుపు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపికార్యదర్శిశ్రీనివాస్ మూర్తి, మండల టిడిపి కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహ మూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, రామచంద్రప్ప, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, ప్రసాద్, కేఎన్ఎం శివకుమార్ , మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, దయానంద్,దాదు, రాష్ట్ర దాసరి సంఘం సభ్యులు రవి, నాగోనపల్లి మంజునాథ్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, హనుమంతు, చన్నప్ప, క్లస్టర్ ఇంచార్జిలు కృష్ణమూర్తి, రవి, నాగరాజు,పరమేష్ డీలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన 20వ ఉపాధి హామీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం

## ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 02:**

ధర్మవరం, పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం విభాగం సిబ్బంది ఆధ్వర్యంలో 20వ ఉపాధి హామీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పథకాన్ని ఫిబ్రవరి 2వ తేదీ 2006 వ సంవత్సరం నార్పల మండలం బండ్లపల్లి గ్రామం నందు మన్మోహన్ సింగ్ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి గ్రామీణ కూలీల స్థితిగతులను మార్చుట కోసం కేంద్ర ప్రభుత్వం 20వ ఉపాధి హామీ చట్టం ద్వారా ఈ పథకాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ఆనాటి కూలీ రేటు 80 రూపాయల నుండి నేడు 300 రూపాయల




వరకు చేరిందని, పథకం అమలులో కూడా సాంకేతికను వినియోగించడం ద్వారా సత్ఫలితాలను సాధించడమే కాకుండా పారదర్శకతను కూడా పాటించడం, పనుల కల్పనలో కూడా సహజ వనరుల అభివృద్ధితో పాటు పేద రైతులకు పండ్లతోటల పెంపకం, భూ అభివృద్ధి పనులు, పాడి పెంపకం కోసం గోకులం నిర్మాణములో పశు గడ్డి క్షేత్రాలు, మల్బరీ షేడ్స్ మల్బరీ పెంపకం వంటి పనులు కూడా సమర్థవంతంగా చేపట్టడం జరుగుతోందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టి మౌలిక వసతులు కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో కూడా అగ్రస్థానంలో ఉపాధి హామీ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఏలు చంద్రకళ, భారతి, ఎఫ్ఏ లు జయకృష్ణ, సదాశివ, రామ్మోహన్ చంద్రశేఖర్, విశ్వనాథ్, అశోక్ కుమార్, చంద్రశేఖర్, పురుషోత్తం, శ్రీనివాసులు, చౌదరి, సివోలు లక్ష్మి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కంభం, బేస్తవారపేట పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ ఏఆర్ దామోదర్

పలు రికార్డులు, ఫైల్స్ తనిఖీ సిబ్బంది పని తీరుపై ఆరా
పెండింగ్ కేసులపై అధిక దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలి
విధుల పట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి
సైబర్ నేరాలను ఛేధించటం కంటే నివారణ ఉత్తమ మార్గం



**కంభం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 02:**

పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి కంభం బేస్తవారపేట పోలీస్ స్టేషన్ లను ఆదివారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, రికార్డ్స్, సీడీ ఫైల్స్, పోలీస్ క్వార్టర్స్, ప్రాపర్టీ రికవరీ, స్టేషన్ పరిధిలోని మ్యాప్ తదితర అంశాలను పరిశీలించి, రికార్డ్స్ నిర్వహణలో సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ లో మొక్కల నాటి, ఆవరణ పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పెండింగ్ కేసులలో విచారణ త్వరగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్టవలసిన విధానం గురించి దిశానిర్దేశం చేశా రు. నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని, కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది బాధితులకు సత్వర న్యాయం అందించలేమని కనుక దానికి అనుగుణంగా పోలీస్ స్టేషన్ యొక్క నిర్వహణ ఉండాలని సూచనలు చేశారు. నేరాలు కట్టడికి గస్తి ముమ్మురం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర గస్తి నిర్వహించేటట్లు, నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా చెయ్యాలని, డయల్112 ఫిర్యాదులు రాగానే వెంటనే స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరిచేటట్లు చూడాలని, విరివిగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిం చాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, స్టేషన్ లో వివిధ విధులు నిర్వ హిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధు ల ప ట్ల అంకితభావంగా ఉం టూ ప్రజలకు ఎల్లప్పుడు అందు బాటులో ఉండాలన్నారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవ గాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ను క్రమబద్దీకరించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విస్తృతంగా స్కూల్ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరితో మాట్లాడుతూ అందరి యొక్క ఆరోగ్య పరిస్థితులను గూర్చి ఆరా తీశారు. వృత్తిపరంగా, ఆరోగ్యవరంగా, కుటుంబ వరంగా ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నది, మొదలైన విషయాలను వారితో ముఖాముఖి మాట్లాడారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల, మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘువేంద్ర, కంభం సీఐ మల్లికార్జున రావు, కంభం ఎస్సై నరసింహారావు, బివి పేట ఎస్సై రవీంద్ర బాబు సిబ్బంది ఉన్నారు.



# మహిళ, చిన్నారుల మిస్సింగ్

## 6 గంటలలోపే చేదించిన బత్తలపల్లి పోలీసులు

## ఆచూకీ కనుక్కొని కుటుంబ సభ్యులకు అప్పగింత

**బత్తలపల్లి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 02:**



బత్తలపల్లి మండలం సూర్యచంద్రపురం గ్రామానికి చెందిన కుళ్లాయప్ప భార్య సాకే గంగాభవాని భార్యాభర్తలు వీరి మధ్య గొడవల కారణంగా తన ముగ్గురు బిడ్డలతో చెప్పాపెట్టకుండా వెళ్లిపోవడంతో ఈ విషయాన్ని 100 డయల్ కు సమాచారం అందించడంతో వెంటనే సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న వెంటనే వీరి ఆచూకీ తెలుసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు .పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. బస్టాండు రైల్వే స్టేషన్ల ప్రధాన కూడల్లో గాలించారు. బత్తలపల్లి సిఐ ,ఎస్ఐల పర్యవేక్షణలో ఏఎస్ఐ విజయ్ కుమార్, కానిస్టేబుల్ గోపాల్ ను పంపించి వెతుకులాట ప్రారంభించారు. బస్ స్టేషన్ ,రైల్వే స్టేషన్ సర్కిల్ ప్రాంతాలలో వెతికించడంతో పాటు వారి ఆచూకీ కోసం మహిళా కుటుంబ సభ్యులతో సమాచారాన్ని సేకరించారు. యల్లనూరు మండలంలోని చిలమకూరు గ్రామంలో వారి పుట్టినిల్లు కావడంతో అక్కడ వెళ్లి గాలింపు చర్యలు చేశారు. వారి బంధువులు పులివెందులలో ఉన్నారని సమాచారంతో అక్కడికి వెళ్లి కుటుంబ సభ్యులతో ఆరాధియగా వారి మేనత్త ఇంట్లో తప్పిపోయిన తల్లి, ముగ్గురు బిడ్డలు ఉన్నారని సమాచారం తెలుసుకున్న పోలీసులు తెల్లవారుజామున నాలుగు గంటలకు వారి ని జాగ్రత్తగా పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మిస్సింగ్ కేసు ఫిర్యాదు అందిన 6 గంటలకు లోపే కేసును చేదించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందిస్తూ రివార్డులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులు ఇచ్చిన ఫిర్యాదు పై విచారించి తగిన సమయంలోనే బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని చేదించే విధంగా పోలీస్ శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. తప్పిపోయిన వారిని 6 గంటల లోపల పట్టుకొని వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం పట్ల పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# "భక్తుల కోలాహలం మధ్య 'శ్రీ చాముండేశ్వరి దేవి 'మహా కుంభాభిషేకం



## ధార్మిక కేంద్రంగా గంగపట్నం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**ఇందుకూరుపేట స్వర్ణసాగరం ఫిబ్రవరి 2**

మండలంలోని గంగపట్నం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శక్తి స్వరూపిణి శ్రీ చాముండేశ్వరి దేవి మహా కుంభాభిషేక ఉత్సవాలు ఆదివారం భక్తుల కోలాహలం మధ్య వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథిగా పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈవో టాటా శ్రీనివాసరావు దేవస్థానం సభ్యులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. భక్తులు సందర్శకుల రాకతో గంగపట్నం గ్రామంకిటకిటలాడింది. ఈ కుంభాభిషేకం కార్యక్రమాన్ని అర్చకులు వేదపండితులు కడు రమణీయంగా జరిపించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగపట్నం గ్రామాన్ని ధార్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతానని భక్తులకు హామీ ఇచ్చారు ఈ వేడుకల్లో టిడిపి నేతలు దువ్వూరు కళ్యాణ రెడ్డికోడూరు కమలాకర్ రెడ్డిసిహెచ్ చెంచు కిషోర్ యాదవ్ స్థానిక నేతలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రకాశం జిల్లా 56వ అవతరణ దినోత్సవం

## ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన ఎస్పీ ఏఆర్ దామోదర్

**ఒంగోలు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 02:**



ప్రకాశం జిల్లా 56వ అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పోలీస్ అధికారులు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనముగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో మొట్ట మొదటిసారిగా ప్రకాశం జిల్లా జెండా ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫిబ్రవరి 2,1970వ తేదీన నెల్లూరు, కర్నూలు, గుంటూరు జిల్లాల యొక్క కొంత భాగముల నుండి ఒంగోలు జిల్లా ఆవిర్భవించిందని, తరువాత డిసెంబర్ 5,1972వ తేదీన దేశభక్తుడు, ఆంధ్ర నాయకుడైన ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జ్ఞాపకార్థము ప్రకాశం జిల్లాగా నామకరణము చేయబడిందన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఆంధ్ర ప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు పేరు మీదుగా జిల్లాకు ఈ పేరు పెట్టారాని, ఈ జిల్లాకు ప్రత్యేకమైన ప్రముఖ వ్యక్తులు, ప్రజా కళలు, సంప్రదాయాలు, గ్రానైట్, ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలు ఉన్నాయన్నారు. ఈ 56 సంవత్సరాలలో ప్రకాశం జిల్లా అనేక అంశాలలో చాలా ప్రగతిని సాధించిందని, ప్రత్యేకించి నేరాలు దర్యాప్తు ఇతర అంశాలలో జిల్లాలలో ఒకటిగా ఉందని, రానున్న రోజులలో ఇంకా సమిష్టిగా పనిచేస్తూ జిల్లాను ముందు వరుసలో నిలబెడతామన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు తాలూకా సీఐ అజయ్ కుమార్, ఒంగోలు ఆర్ఐ సీతారామిరెడ్డి, రమణ రెడ్డి, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# తెదేపా నాయకుడు ఉగ్ర నరసింహ అన్న కూతురి వివాహ వేడుకలు హాజరైన:మాజీ ఎమ్మెల్సీ




**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 02:**

మండల పరిధిలోని గౌడన్న కుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉగ్ర నరసింహ అన్న నాగరాజు కుమార్తె వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా మడకశిర రథసారథి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు ఉండుముల తిప్పేస్వామి హాజరయ్యారు. ఉగ్ర నరసింహ మాట్లాడుతూ శుభకార్యానికి హాజరైన అతిరథ రాజకీయ ప్రముఖులకు వారి సన్నిహితులకు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. అనంతరం హాజరైన నాయకులకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. వివాహ వేడుకలకు హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు పిడి నరసయ్య, మండల కన్వీనర్ గణేష్, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, తమ్ముడేపల్లి మాజీ ఎంపీటీసీ చంద్రప్ప తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

# నామకరణ మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఎల్ ఈరలక్కప్ప

**గుడిబండ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 02**



ఈరోజు గుడిబండ మండలం మోపురుగుండు గ్రామంలో వైస్సార్సీపీ నాయకుడు కరినింగప్ప వారి కూతురు నామకరణ మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరై తల్లీ బిడ్డలను ఆశీర్వదించిన మడకశిర నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప . ఈ సందర్భంగా కరినింగప్ప మరియు వారి కుటుంబం సభ్యులు సంతోషం వ్యక్త పరిచారు. అనంతరం ఈరలక్కప్పని శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలపల్లి సర్పంచ్ అశ్వత్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన రజనీకాంత్

**గుడిపాల స్వర్ణ సాగరం ఫిబ్రవరి 2**



వైఎస్ఆర్సిపి పార్టీ చిత్తూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇటీవల నియమితులైన గుడిపాల మండలానికి చెందిన రజనీకాంత్ ఆదివారం తిరుపతిలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా పదవి బాధ్యతలు స్వీకరించారు అనం తరం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు అనంతరం గుడిపాల మండల స్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీ విజయం సాధించేల పనిచేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు

# మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎన్ పి జయప్రకాష్ నాయుడు




బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 2

మంత్రి నారా లోకేష్ పాదయాత్ర చేసి ఒక సంవత్సరం అయిన సందర్భంగా చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు నూతనంగా ప్రారంభించిన డయాలసిస్ సెంటర్ నందు ఆదివారం బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్ పి జయప్రకాష్ నాయుడు మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర లో ఇచ్చిన హామీ బంగారుపాళ్యం లో తెలుగుదేశం పార్టీ అధికారంలో కి వచ్చిన వెంటనే బంగారుపాళ్యం మండలంలో డయాలసిస్ సెంటర్ ప్రారంభిస్తామని హామీ ఇచ్చి వంద రోజులలోపు డయాలసిస్ సెంటర్ ప్రారంభించినందుకు బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్ పి జయప్రకాష్ నాయుడు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ డయాలసిస్ సెంటర్ నందు అనేక మంది చికిత్స పొందుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు లోకనాథ నాయుడు, కమలానాథ్ రెడ్డి, మండల కార్యదర్శి జనార్దన్ గౌడ్, మండల తెలుగుయువత అధ్యక్షులు రమేష్, గిరిబాబు,టిడిపి నాయకులు సూరి నాయుడు,రాజేంద్ర నాయుడు,మైనారటి నాయకులు జాకీర్,నాసిర్, దేవాయణి,బిసి నాయకులు హరి, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# రథసప్తమి మహోత్సవ వేడుకలకు తరలిరండి

## ఆలయ ఈవో వెంకటేశులు, అటహాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్



ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 02:

ధర్మవరం పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఈనెల నాలుగవ తేదీ మంగళవారం రథసప్తమి మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అర్చకు కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రథోత్సవ మహోత్సవ వేడుకల్లో స్వామివారు సూర్యప్రభ, శేష, గరుడ, హనుమత్, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్ర ప్రభాహనాలలో ప్రత్యేక పూజలు తో అర్చకులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ ను వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ పూజలను నిర్వహిస్తారని తెలిపారు. ముఖ్య అతిథులుగా ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తోపాటు పలువురు దాతలు కూడా రావడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథులతో పాటు వాహనాలకు ఉభయ దాతలుగా వ్యవహరించిన వారికి ప్రత్యేక పూజలతో పాటు సన్మాన కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. అనంతరం వివిధ వాహనాలలో స్వామివారిని పట్టణపుర వీధులలో ఊరేగించడం జరుగుతుందని తెలిపారు. ఈ రథసప్తమి వేడుకలకు పట్టణ ప్రజలతో పాటు భక్తాదులు, దాతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం



సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 02:

సి యస్ పురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానం లో వసంత పంచమి పురస్కరించుకొని విశేష అలంకరణలతో స్వామివారికి ప్రీతికమైన రోజు ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక టేబుల్ ను ఏర్పాటు చేసి అరటి ఆకులతో స్వామి వారి అన్న ప్రసాదవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, బైసాని మధుసూధన్ (కండక్టర్), దేవస్థానము సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఇంచార్జిగా రాబిన్వతల కోటయ్య

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 02:



కనిగిరి నియోజక వర్గ ఎమ్మార్పిఎస్ ఇంచార్జీగా రావి నూతల కోటయ్య మాదిగ, వెలిగండ్ల మండల ఎమ్మర్పిఎస్ అధ్యక్షులు గూడూరి శేఖర్ మాదిగ, వెలిగండ్ల మండల ఉపాధ్యక్షులు పల్లెపోగు యోహాను మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మర కుంట రాజు మాదిగ, ఎమ్మెస్పీ వెలిగండ్ల మండల అధ్యక్షులు జుటికే దానియేలు మాదిగ జుటికే యేసేబు మాదిగ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

# కేంద్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

## చంద్రబాబు కృషి, మోదీ సహకారంతోనే రాష్ట్రానికి నిధులు



దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 02:

ఎన్డీయే బంధం, సీఎం చంద్రబాబు కృషి, రాష్ట్రం పట్ల ప్రధాని మోదీ ప్రత్యేక ఆదరణ బడ్జెట్ కేటాయింపుల రూపంలో మరోసారి స్పష్టంగా కనిపిస్తుందని దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. కూటమిపై రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న అపారమైన నమ్మకం, అందించిన అఖండ విజయం కేంద్ర నుంచి నిధుల రూపంలో వరదగా తిరిగి వస్తోందన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గడిచిన బడ్జెట్‌లో, ఈ బడ్జెట్‌లో కూడా రాష్ట్రం పేరు పెట్టి మరీ ప్రత్యేక కేటాయింపులు ఇవ్వడం, ప్రాజెక్టుల వారీగా నిధులు ఇవ్వడం పట్ల కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. మరీ ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టుకు గతేడాది ఇచ్చిన 5,512 కోట్ల కంటే 424 కోట్లు అదనంగా 5936 కోట్లు ఇవ్వడం రాష్ట్ర జీవనాడి పూర్తిపై ఆశలు, నమ్మకాన్ని కలిగించిందన్నారు. ఎన్డీయే కొత్త ప్రభుత్వంలోనే పోలవరం తాజా డీపీఆర్ ఆమోదించారన్న లక్ష్మీ తద్వారా 12,157 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించారని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు వచ్చిన నిధుల్లో ఇవే అత్యధికం అన్న ఆమె ప్యాకేజీలో భాగంగా అడ్వాన్స్ కూడా ఇవ్వడంతో ఇప్పటికే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అదే సమయంలో విశాఖకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ ప్యాకేజీని అమల్లోకి తేవడం రాష్ట్రంలో, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాల చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. ఇటీవల ప్రకటించిన 11,917 కోట్లు ప్యాకేజీని నిజం చేస్తూ పాత బడ్జెట్‌లో కేటాయింపుల్ని 620 కోట్ల నుంచి 8 వేల 622 కోట్లకు పెంచడం, కొత్త బడ్జెట్‌లో 3,295 కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు, పీఎం మోదీ సంకల్పం కారణంగానే సాధ్యమైందన్నారు. బడ్జెట్‌లో కీలకంగా ప్రస్తావించిన జల్‌జీవన్ మిషన్ ద్వారా రాష్ట్రానికి భారీగా నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇటీవలే అందుకు సంబంధించి రాష్ట్రం తరఫున 70వేల కోట్లు కావాలని ప్రతిపాదనలు ఇచ్చిన నేపథ్యంలో సింహ భాగం మేలు జరిగే అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ఎంపీలు ముందు నుంచి అన్ని రంగాలు, శాఖల వారీగా శ్రద్ధ తీసుకుని ప్రయత్నాలు చేయడం కారణంగా గత బడ్జెట్ కేటాయింపులు, ప్రకటల్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ఆర్థికమంత్రి చెప్పడం కూడా రాష్ట్రానికి మంచి పరిణామంగా పేర్కొన్నారు అని అన్నారు. ఇవి కాకుండా మౌలిక సదుపాయల కల్పనకు కేంద్రం ప్రకటించిన 1.5 లక్షల కోట్ల ప్యాకేజీలో ఏపీకి మంచి నిధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. పరోక్షంగా అమరావతి, మెట్రో రైలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, వ్యవసాయం, విద్య రంగాల్లో భారీగా నిధుల రాకకు అవకాశం ఉందని ఆ మార్గాల్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు.

# పేద ప్రజలందరికీ కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము

## యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 02:



ధర్మవరం, పేద ప్రజలందరికీ కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని యూవర్స్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన్, క్యాంపు చైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు, క్యాంపు చైర్మన్లు మాట్లాడుతూ ఈ కంటి వైద్య శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ – శ్రీ సత్య సాయి జిల్లా, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు (బెంగళూరు వెస్ట్ లయన్స్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి) సంయుక్తంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. గత 30 సంవత్సరాల నుండి ధర్మవరం పరిసర ప్రాంతాల ప్రజలకు, వేల మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించి, కంటి చూపులు ప్రసాదించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బెంగళూరు ఆసుపత్రి వైద్యులచే కంటి శుక్లములు ఉన్నవారిని పరీక్షించి ఉచితంగా ఐఓఎల్ ఆపరేషన్లు కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కంటి ఆపరేషన్లకు ఎంపికైన వారిని బెంగళూరుకు ప్రత్యేక బస్సు నందు తీసుకొని వెళ్లి ఉచితముగా కంటినందు లెన్స్ అమర్చి ఆపరేషన్లు చేసి తిరిగి ప్రత్యేక బస్సులో ధర్మవరము లో చేర్చడం జరుగుతుందని తెలిపారు. బిపి, షుగర్, గుండె జబ్బులు ఉన్నవారికి పరీక్షించి, శరీర అనుకూలం ఉన్నవారికి కూడా ఆపరేషన్లు నిర్వహిసున్నామని తెలిపారు. ఈ శిబిరం లో 96 మంది కంటి రోగులు పాల్గొనగా, అందరికీ బెంగళూరు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అంజనా, డాక్టర్ అయాసే కంటి వైద్య పరీక్షలు తర్వాత 46 మందిని ఆపరేషన్కు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం కూడా చేస్తూ ఇరువురికి కంటి వెలుగును ప్రసాదించాలని తెలిపారు. మా యువర్స్ ఫౌండేషన్ సంస్థ చేస్తున్న ఈ శిబిరాల సమాచారాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా వచ్చిన వారు తెలియజేయాలని తెలిపారు. అనంతరం కంటిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను డాక్టర్లు కంటి రోగులకు వివరించారు. అనంతరం కంటి రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు కాచర్ల హనుమంతు జ్ఞాపకార్థం కుమారుడు కాచర్ల నాగరాజు వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఘనంగా శిబిరములో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నామాల శ్రీనివాసులు, పెనుజూరి నాగరాజు, నాగార్జున చాంద్ బాషా, సత్రశాల మల్లికార్జున, గర్రె రమేష్ బాబు, ఓ వి. ప్రసాద్, సికిందర్, సుంకుసుకుమార్, సి కె. రామాంజనేయులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 5న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం





పోస్టర్ ఆవిష్కరించిన అన్న రాంబాబు

మార్కాపురం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 02:

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నేటి కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అమలు చేయని విధానంపై ఆదివారం మార్కాపురం వైయస్ఆర్ సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ఆధ్వర్యంలో " వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫీజు పోరు" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా అన్నా రాంబాబు పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అన్నా రాంబాబు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా ఉన్న ఉన్నత విద్యను వారికి అందేలా చేయాలనే దృఢ సంకల్పంతో ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తే ఆయన కుమారుడైన వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో మరిన్ని సంస్కరణలతో విద్యను ఉన్నత శిఖరాలకు చేర్చారని, అలాంటిది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ మాట పక్కన పెడితే ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకంని డెడ్ బాల్ గా చేశారని దీనిపై 5వ తేదీన ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరగబోయే వైయస్ఆర్ సీపీ ఫీజు పోరు బాటను మార్కాపురం నియోజకవర్గ వైసీపీ పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కెంచమాంబ దేవి ఉత్సవాల్లో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి



స్వర్ణ సాగరం అమరాపురం ఫిబ్రవరి 02

మండల పరిధిలో ఉదుగూరు గ్రామంలో వెలసిన కుంచిటిగ సోమేనహళ్ళి జానకల్లు గోత్రానికి చెందిన ఆరాధ్య దైవం శ్రీ కెంచమాంబ దేవి పెద్ద జాత్ర ఉత్సవాలలో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని నిర్వహించారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి ని శాలువా తో సన్మానం చేశారు.. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో వేద పండితులు గణపతి పూజ కలసస్థాపన జలాధివాసం క్షీరాదివాసం మరియు మహా మంగళహారతి మరియు వాస్తు హెూమం తదితర కార్యక్రమాలను నిర్వహించి కేంచమంభ దేవికి ప్రాణ ప్రతిష్ట, ధ్వజస్తంభం మృత్యుంజయ హెూమం నవగ్రహ హెూమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి విశేష పూజలను నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంచమాంబ సేవా సమితి సభ్యులు సిద్ధేశ్వర్ గౌడ్, గోవర్ధన్, మూర?ండ్నప్ప శివకుమార్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివ రుద్రప్ప, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మంజునాథ్, ప్రసాద్, దాదు, రవికుమార్ నాగరాజు, నవీన్, రఘు, నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 02:



శీలంవారి పల్లె గ్రామానికి చెందిన కొట్టే శేషయ్య కుమారుడు మిథున్ కుమార్, విన్నిల వివాహ వేడుక ఆదివారం హైదరాబాద్ లోని మహేంద్ర ఎలైట్ వెడ్డింగ్ హాల్స్ లో జరిగింది. ఈ వివాహ వేడుక లో కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు విద్యాసంస్థల చైర్మన్ కె వి ప్రకాశ్ రావు, సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కదిరి పిచ్చయ్య, కదిరి కృష్ణ,కొట్టే శ్రీను, తీకెనం బాబురావు, నున్నా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణస్వామికి విశేష అలంకరణ

## వైభవంగా గోపూజ మహా నివేదన కార్యక్రమం

**సి యస్ పురం,స్వర్ణసాగరం, ఫిబ్రవరి 02:**

ప్రకాశం జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో నారాయణస్వామికి అత్యంత పవిత్రమైన రోజైన ఆదివారం దేవస్థానంలో భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. స్వామివారికి వసంత పంచమి పురస్కరించుకొని మూలవిరాట్ ప్రత్యేక విశేష అలంకరణతో పూజలు నిర్వహించిన అనంతరం పంచామృతాభిషేకం గోపూజ తదుపరి మహా నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరి రాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో శ్రీ నారాయణస్వామి వారి మూల విగ్రహ మూర్తికి, శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి వారి ఉత్సవమూర్తులకు అర్చకులు అభిషేకం ప్రత్యేక పూజలు గోపూజ కార్యక్రమం నిర్వహించారు అనంతరం భజం త్రీల మేళతాళాల నడుమ భక్తులు ఆలయము చుట్టూ నైవేద్యంతో ప్రదక్షిణలు చేసి స్వామి వారికి నైవేద్యం సమర్పించారు అనంతరం అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ భక్తులకు గోత్ర నామాలతో ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎటు వంటి అసౌకర్యాలు కలగకుండా శ్రీ నారాయణస్వామి వ్యవ స్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈవో గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ఆలయ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, బైసాని మధు సూదన్ కండక్టర్, పాలిశెట్టి సత్యం, భక్తులు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆగని గ్రావెల్ మాఫియా ఆగడాలు

## గ్రావెల్ దందా పై అధికారులు కొరడా

**స్వర్ణసాగరం, సూళ్లూరుపేట ఫిబ్రవరి 2 :**

పట్టణ పరిధిలోని మన్నారుపోలూరు పెట్రోల్ బంక్ సమీపంలో చీపురు గుట్ట చెరువు వద్ద నిలువ ఉంచిన అక్రమ గ్రావెల్ తరలిస్తుండగా అకస్మాత్తుగా సూళ్లూరుపేట తాసిల్దార్ మరియు పోలీసులు అక్కడికి చేరుకొని అక్రమ గ్రావెల్ తరలింపుకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలతో జరిమానా విధించి కేసు నమోదు చేసి వాహనా లను సీజ్ చేశారు. ముడుపులు ఆరు కాయ లుగా యధాచగా గ్రావెల్ మాఫియా రెచ్చిపోతు ప్రభుత్వ అధికారులకు సవాలుగా మారుతు న్నారు.పలుమార్లు అక్రమ గ్రామకాలపై కొనడా చిలిపిస్తామని చర్యలు చేపడతామని అధికారులు హెచ్చరించినప్పటికీ మామా అంటూ తమ పని తాము కానీ చేస్తూ ఎక్కడపడితే అక్కడ అక్రమ గ్రావెల్ తవ్వకాలు సాగిస్తూ అధికారులకు సవాల్ విసురుతూన గ్రావెల్ మాఫియా.( గ్రావెల్ తవ్వకాలపై మైనింగ్ శాఖ,రెవెన్యూ శాఖ నుండి అనుమతులు ఉండాలి ఎలాంటి అనుమతులు లేకుండా యధాచగా అక్రమ గ్రావెల్ సవ్వకాలు సాగిస్తున్నారంటే మైనింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు బాబోతున్నారు.ఈ అక్రమ గ్రావెల్ తరలించే వాహనాలు గ్రామస్తులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి అక్రమ గ్రావెల్ తవ్వకాలకు అడ్డుగడ్డ వేయాలని స్థానికులు కోరుతున్నారు.





# అంగరంగ వైభవంగా శ్రీ జనార్ధన స్వామి పున ప్రతిష్ట









**దుత్తలూరు ఫిబ్రవరి 2/** దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ జనార్ధన స్వామి వారి పునః ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి అమృత హస్తాలతో అంగరంగ వైభవంగా జరిగినది వేలాది మంది భక్తుల మధ్యన వేద పండితుల మంత్రోచ్చారణల తో శ్రీ జనార్ధన స్వామి వారి జీర్ణోదరణ కార్యక్రమం నిర్వహించారు చిన్న జీయర్ స్వామి వారి శిష్య బృందంతో నూతన విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమ నికి భక్తులు హాజరయ్యారు శ్రీ వెంగమాంబ పేరంటాల అమ్మవారిని దర్శించుకుని అనంతరం స్వామి వారి పున ప్రతిష్ట కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి పాల్గొన్నారు ఆయన ప్రవచనాలు భక్తి మార్గాలు ప్రజలు భక్తి మార్గం వైపు చూడాలని బోధించారు భక్తులకు అనేక భక్తి మాటలు ప్రవచనాలు సూచించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాదాల ఎస్ బాబురావు వెంగమాంబ దేవస్థానం కార్యనిర్వాహణాధికారిని వి ఉషశ్రీ కార్యనిర్వాహకులు గోగినేని రామచంద్ర మాదాల తిమ్మయ్య చౌదరి పులివర్తి మాల్యాద్రి రామనేని వెంగయ్య తదితరులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు స్వామివారి కార్యక్రమానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఉదయగిరి సీఐ వెంకట్రావు స్థానిక ఎస్సై ఆదిలక్ష్మి ఈ కార్యక్రమాల పర్యవేక్షణ ఏర్పాటు సిబ్బందితో ఎలాంటి అసైకరం కలవకుండా ఏర్పాట్లు చూశారు చివర రోజు సోమవారం రాష్ట్ర మంత్రి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాజీ శాసనసభ్యులు ఖమ్మం రెడ్డి తదితరులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు



# పాలమాకులపల్లి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 2**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలివారిపల్లి పంచాయతీ పాలమాకులపల్లి గ్రామంలో బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కార్డన్ అండ్సెర్చ్ నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా అనుమానస్పద వ్యక్తుల ఇళ్లలో సోదాలు నిర్వహించాడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎలాంటి రికార్డ్స్ లేని 08 మోటార్ సైకిల్స్ ను సిజ్ చేయడం జరిగింది అలాగే గ్రామ సభ నిర్వహించి ప్రజలకి ఎలాంటి గొడవల జోలికి వెళ్లొద్దని ప్రజలకి సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించాడం జరిగింది.ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం పోలీస్ సిబ్బంది తో పాటు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించడం జరిగింది

# ఘనంగా గూడంశెట్టి హజరత్ పుట్టినరోజు వేడుకలు

**సి యస్ పురం, స్వర్ణ సాగరం, జనవరి 02.**



సిఎస్పురం మండలం జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్ ఆధ్వర్యంలో గూడంశెట్టి హజరత్ పుట్టినరోజు వేడుకలు పూనా లో ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి అన్న కుమారుడైన హజరత్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా కేకును కట్ చేసి బంధుమిత్రులు అభిమానుల కేరింతల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పుట్టినరోజు కార్యక్రమమునకు వచ్చిన బంధువులు అభిమానులు హజరత్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు కార్యక్రమంనకు వచ్చిన బంధువులకు అభిమానులకు వాట్సప్ మరియు ఫేస్బుక్ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి గూడంశెట్టి రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



## కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి గంగాధర్

**స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 02**

డోర్నకల్ మండలం దుబ్బ తండా గ్రామనీకి చెందిన భాష, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన తాళ్ళూరి గంగాధర్, అలాగే కన్నెగుండ్ల గ్రామంలో గడ్డం బుచ్చి రామయ్య, కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట ఇస్లావత్ వెంకన్న , ఇస్లావత్ ప్రవీణ్ ,అజ్మీర రామ్ లాల్,బానోత్ శంకర్, బానోత్ కిషన్, సురేష్, రవి ,పవన్,వెంకన్న,నరేష్, కిషన్ బాదావత్ చిన్న, నరేష్, ధాన్య, ఇస్లావత్ రాజేష్, కన్నగుండ్ల గ్రామం లో గడ్డం బాబు, తోట సతీష్, గడ్డం శ్రీనివాస్, గడ్డం మనోజ్ ,గడ్డం రవి, సైదులు ,వెంకన్న, కృష్ణమూర్తి, వీరభద్రం , రామారావు, రాజేందర్ , ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

# ఫిబ్రవరి 7న హాల్లో మాదిగ చలో హైదరాబాద్ లక్ష డప్పు వేయి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 :**

సామజిక ఉద్యమ నాయకులు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు ఈ నెల 7వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మంతెన శ్యామెల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈబత్వార్ తుకారం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన బంజారా సంఘం అధ్యక్షులు నౌషా నాయక్, మైనార్టీ సంఘం నాయకులు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సాయిని అశోక్, దేవాడ అప్ప ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మండల అధ్యక్షులు బోడికే హనుమంత్, జగదీష్, గంగాధర్, శివయ్య, ఎస్ అప్ప, మధు బిచ్కుంద నాయకులు జి సురేష్ భూమయ్య తక్కడపల్లి గంగాధర్ హస్గుల్ ఉప సర్పంచ్ జీ లక్ష్మణ్, జి నాగేష్ డీలర్, రమేష్, ఖథ్గాఎం నాగేశ్వరరావు, టాక్లి గణేష్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజినెస్

# ఎంఎస్ఎంఈలకు ఊతం

న్యూఢిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమల (ఎంఎసఎంఈ) రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈసారి బడ్జెట్‌లో పలు చర్యలు ప్రకటించారు. ఎంఎసఎంఈల వర్గీకరణకు సంబంధించిన పెట్టుబడి పరిమితిని 2.5 రెట్లు, టర్నోవర్ లిమిట్‌ను 2 రెట్లు పెంచారు. రూ.2.5 కోట్ల వరకు పెట్టుబడి, రూ.10 కోట్ల వరకు వార్షిక టర్నోవర్ కలిగిన వాటిని సూక్ష్మ పరిశ్రమగా పరిగణిస్తారు. రూ.25 కోట్ల వరకు పెట్టుబడి, రూ.100 కోట్ల వరకు టర్నోవర్ కలిగినవి చిన్న స్థాయి పరిశ్రమల పరిధిలోకి వస్తాయి. రూ.125 కోట్ల వరకు పెట్టుబడి, రూ.500 కోట్ల వరకు టర్నోవర్ కలిగిన వాటిని మధ్య స్థాయి పరిశ్రమగా పరిగణిస్తారు. ఎంఎసఎంఈలు సామర్థ్యాన్ని విస్తరించడంతోపాటు సాంకేతిక ఆధునీకరణకు, మరింత మూలధన లభ్యత మెరుగుపడేందుకు ఇది దోహదపడనుందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. వాటి వ్యాపార వృద్ధిపై నమ్మకం పెంచడంతో పాటు యువతకు భారీగా ఉద్యోగాలు కల్పించేందుకు ఇది దోహదపడనుందన్నారు. ప్రస్తుతం దేశంలో కోటికి పైగా రిజిస్టర్డ్ ఎంఎసఎంఈలు ఉన్నాయి. వీటిల్లో 7.5 కోట్ల మంది పనిచేస్తున్నారు. దేశ తయారీలో 36 శాతం, ఎగుమతుల్లో 45 శాతం వాటా వీటిదేనని ఆమె పేర్కొన్నారు. సూక్ష్మ పరిశ్రమల తక్షణ ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు వీలుగా రూ.5 లక్షల క్రెడిట్ లిమిట్‌తో కూడిన క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఉద్యమ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్న మైక్రో కంపెనీలకు ఈ కార్డులు అందుబాటులో ఉంటాయని, తొలి ఏడాదిలో 10 లక్షల కార్డులను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సూక్ష్మ, చిన్న స్థాయి పరిశ్రమలకు క్రెడిట్ గ్యారెంటీ పథక పరిమితిని ప్రభుత్వం రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచింది. తద్వారా వచ్చే ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్ల అదనపు రుణాలు ఈ పరిశ్రమలకు అందుబాటులో వస్తాయని తెలిపారు. అంతేకాదు, వాటికి ఆర్థిక సమస్యల్లేకుండా మంచి పనితీరు కనబరుస్తున్న ఎగుమతి ఎంఎసఎంఈలకు రూ.20 కోట్ల వరకు టర్మ్ లోన్ సదుపాయం కల్పిస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది.



5 లక్షల మహిళలు, ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం కొత్త పథకాన్ని ప్రకటించారు. దీని ద్వారా వచ్చే ఐదేళ్ల పాటు రూ.2 కోట్ల వరకు టర్మ్ లోన్స్ అందించనున్నారు. స్టార్టప్‌లకు కూడా క్రెడిట్ గ్యారంటీ పథకం కింద కవరేజీని రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన 27 రంగాలకు రుణా లపై గ్యారెంటీ ఫీజును ఒక శాతానికి తగ్గించారు.

## ఆ బ్యాంకుల ఖాతాదారులకు గుడ్ న్యూస్.. ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లు భారీగా పెంపు



ఫిబ్రవరి 7న జరిగే ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేట్ల తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే ఈ నిర్ణయం కంటే ముందు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యాక్సిస్, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్‌లతో సహా అనేక బ్యాంకులు జనవరిలో ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ సమావేశానికి ముందు ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లను మార్చాయి. జనవరిలో తమ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను మార్చి ఇప్పటికే ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకుల్లో ఎఫ్‌డీలపై ఏ స్థాయిలో వడ్డీ రేట్లు పెరిగాయో? తెలుసుకుందాం.

**పంజాబ్ నేషనల్ బ్యాంక్**

ఏడు శాతం వడ్డీ రేటుతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ 303 రోజుల కొత్త ఎఫ్‌డీ స్కీమ్‌ను లాంచ్ చేసింది. సాధారణ పౌరులకు 6.7 శాతం వడ్డీ రేటుతో అందుబాటులో ఉండే ఈ స్కీమ్ ఈ ఏడాది జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చాయి. ఏడు రోజుల నుంచి పదేళ్ల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ కాలపరిమితి కలిగిన సాధారణ పౌరులకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 3.50 శాతం నుంచి 7.25 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. 400 రోజుల పదవీకాలం అత్యధిక వడ్డీ రేటు 7.25 శాతం అందిస్తుంది.

## ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచే ఎందుకు మొదలవుతుంది.. కారణాలు మీకు తెలుసా..




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025–26 సంవత్సరానికి సాధారణ బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఇది ఏప్రిల్ 1, 2025 నుంచి మార్చి 31, 2026 వరకు వర్తిస్తుంది. అయితే భారతదేశంలో ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచే ఎందుకు ప్రారంభమవుతుంది, దీనికి గల కారణాలు ఏంటనేది ఇక్కడ తెలుసుకుందాం.

**1. వ్యవసాయంతో సంబంధం**

భారతదేశంలో ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న ప్రారంభమై, మరుసటి సంవత్సరం మార్చి 31న ముగుస్తుంది. ఇది దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణంగా పంట కాలానికి సరిపోయే షెడ్యూల్ అని నిపుణులు చెబుతున్నారు. మన భారత ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. చారిత్రాత్మకంగా కూడా భారతదేశం వ్యవసాయ దేశం. దేశంలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రుతుపవనాలు ఉంటాయి. ఇది వ్యవసాయంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రైతులు సాధారణంగా జూన్–జూలైలో పంటలు విత్తడం ద్వారా, అక్టోబర్–మార్చిలో పంట కోస్తారు. ఇలాంటి పరిస్థితి లో ఈ షెడ్యూల్ ప్రకారం పనిచేయడం వల్ల ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రణాళికలు సిద్ధం చేయడం సులభం అవుతుంది.

**వ్యవసాయ విధానాలు, సబ్సిడీలు**

ఆ క్రమంలో అంచనా వేసిన పంట ఉత్పత్తి ఆధారంగా, ప్రభుత్వం రాబోయే సంవత్సరానికి వ్యవసాయ విధానాలు, సబ్సిడీలు మొదలైన వాటిని ప్రకటించుకోవచ్చు. ఉత్పత్తి చేసిన ధాన్యాలను జాగ్రత్తగా చూసుకోవచ్చు. దీంతోపాటు నిల్వ చేయడానికి సిద్ధం చేసుకోవచ్చు. ఈ కాలంలో రైతులు, వ్యవసాయ సంబంధిత వ్యాపారాలు లాభాలను ఆర్జిస్తాయి. పంట ఉత్పత్తి అంచనాల ఆధారంగా, వారు నిర్ణయాలు తీసుకోవచ్చు. వారి ఖర్చులను ప్లాన్ చేసుకోవచ్చు. అందువల్ల ఈ పంట మార్పిడి కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదు. భారతదేశంలో వ్యవసాయాన్ని, దాని విధానాలను ప్రోత్సహించడానికి ఒక సాధనంగా పనిచేస్తుంది.

**2. సాంస్కృతిక ఐక్యత**

భారతదేశంలో ఆర్థిక సంవత్సరం ప్రారంభం వైశాఖి లేదా చాంద్రమాన నూతన సంవత్సరం (హిందూ నూతన సంవత్సరం)తో సమానంగా వస్తుంది. ఈ కాల వ్యవధి ఏప్రిల్ నుంచి మార్చి వరకు ఆర్థిక షెడ్యూల్‌ను వివరిస్తుంది. ఈ తేదీలను ఎంచుకునేటప్పుడు భారత ప్రభుత్వం ఈ సాంస్కృతిక సంప్రదాయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఉంటుందని కొంతమంది నిపుణులు భావిస్తున్నారు. భారతదేశంలో ఆర్థిక సంవత్సరాన్ని చంద్ర నూతన సంవత్సరంతో ప్రారంభించడం ద్వారా సాంస్కృతిక ఐక్యతను ప్రోత్సహించడం మరొక లక్ష్యం అయి ఉండవచ్చు.

**3. ఈ ప్రభావం కూడా..**

భారతదేశంలోని అనేక సంప్రదాయాలపై బ్రిటిష్ వారి ప్రభావం ఇప్పటికీ కనిపిస్తుంది. అనేక సంప్రదాయాలు బ్రిటిష్ సంప్రదాయాలచే ప్రభావితమయ్యాయి. అదేవిధంగా, ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి స్వయంచాలకంగా ప్రారంభం కాలేదు. ఇందులో బ్రిటిష్ వారు కూడా పెద్ద పాత్ర పోషించారు. నిజానికి భారతదేశంలో బ్రిటిష్ పాలనలో మొదటి బడ్జెట్‌ను 1860 ఏప్రిల్ 7న సమర్పించారు. అప్పుడు అది మే నుంచి ఏప్రిల్ వరకు ఉండేది. ఆ తరువాత ఈ వ్యవస్థ ఏడు సంవత్సరాలు కొనసాగింది. 1865లో బ్రిటిష్ ప్రభుత్వం భారతీయ ఖాతాలను ఆడిట్ చేయడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత ఆ కమిషన్ మొదటిసారిగా ఆర్థిక సంవత్సరాన్ని జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు ఉంచాలని సిఫార్సు చేసింది. అయితే బ్రిటిష్ ప్రభుత్వం దీనికి అంగీకరించలేదు. ఎందుకంటే వలస ప్రభుత్వం కూడా భారతదేశ ఆర్థిక సంవత్సరాన్ని బ్రిటన్ ఆర్థిక సంవత్సరానికి అనుగుణంగా ఉంచాలని కోరుకుంది. అందువల్ల కమిషన్ సిఫార్సులను విస్మరించి, బ్రిటిష్ వారు భారతదేశ ఆర్థిక సంవత్సరాన్ని 1867లో ఏప్రిల్ 1 నుంచి మార్చి 31కి మార్చారు.

**4 ప్రపంచంతో పాటు వేగం పెంచుకోవాల్సిన అవసరం**

భారతదేశంలో ఏప్రిల్ 1 నుంచి ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించడానికి మరొక కారణం ఉంది. దేశ ఆర్థిక కార్యకలాపాలను ప్రపంచ స్థాయిలతో సమానంగా ఉంచడం కావచ్చు. భారతదేశం ఏప్రిల్ నుంచి మార్చి వరకు అనుసరించే ఆర్థిక క్యాలెండర్‌ను దాని ప్రధాన వాణిజ్య భాగస్వామ్య దేశాలైన కెనడా, యూకే, న్యూజిలాండ్, హాంకాంగ్ కూడా అనుసరిస్తాయి. ఇటువంటి ఏకరూపత వల్ల అంతర్జాతీయ వాణిజ్యం, ఆర్థిక లావాదేవీలను సులభతరం చేస్తుంది. ఈ దేశాలన్నీ భారతదేశంతో ఆర్థిక లావాదేవీలను మరింత సులభంగా నిర్వహించుకోవచ్చు.

**5. చట్టంలో కూడా నిబంధన**

అయితే ఎప్పటికప్పుడు, ఆర్థిక సంవత్సర క్యాలెండర్‌లో మార్పుల కోసం డిమాండ్లు వస్తూ ఉంటాయి. ప్రభుత్వం అలా చేయడం కూడా సాధ్యమే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 367(1) ప్రకారం ఆర్థిక సంవత్సరాన్ని జనరల్ క్లాజుల చట్టం, 1897 ప్రకారం నిర్ణయించాలి. ఈ చట్టం ప్రకారం భారతదేశ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమై మార్చి 31న ముగుస్తుంది. అయితే అదే చట్టం ప్రైవేట్ కంపెనీలు, వ్యాపార సంస్థలు తమకు నచ్చిన ఆర్థిక సంవత్సరాన్ని ఎంచుకునే స్వేచ్ఛను కూడా ఇస్తుంది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ ఇష్టానుసారం ఆర్థిక సంవత్సరాన్ని ఎంచుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం కోరుకుంటే జనరల్ క్లాజుల చట్టం–1897ను సవరించడం ద్వారా ఆర్థిక సంవత్సరం కాల వ్యవధిని మార్చుకోవచ్చు.

# అదరగొట్టిన అమ్మాయిలు

## అండర్ -19 టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ ఘన విజయం

వుమెన్స్ అండర్–19 టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో వరుసగా రెండోసారి అండర్ 19 వరల్డ్ కప్‌లో టీమిండియా గెలుపొందింది. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్?లో భారత్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమిండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో 1 వికెట్? కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష 33 బంతుల్లో 44 పరుగులు (8x4) చేసి నాటౌట్‌గా నిలిచింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్?. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. భారత జట్టు బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ తీశారు.

**అదరగొట్టిన తెలంగాణ అమ్మాయి త్రిష**

ఈ టోర్నీలో తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష అద్భుతంగా రాణించింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో దుమ్మురేపింది. ఈ టోర్నీలో సెంచరీ బాదేసింది. ఫైనల్‌లోనూ మూడు వికెట్లతో రాణించి, విజయానికి కారణమై అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా గొంగడి త్రిష నిలిచింది.

ఇక టోర్నీ ఆసాంతం ఆల్‌రౌండ్ పెర్ఫామెన్స్ తో అదరగొట్టిన తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష ఫైనల్ లోనూ మెరుపులు మెరిపించింది. మొదట తన స్పిన్ బౌలింగ్ తో దక్షిణాఫ్రికాకు చుక్కలు చూపెట్టింది. 4 ఓవర్లలో 15 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్ల పడగొట్టింది. అనంతరం లక్ష్య ఛేదనలోనూ మెరుపు ఆరంభాన్ని ఇచ్చింది. దక్షిణాఫ్రికా బౌలర్లకు ఏ మాత్రం అవకాశమివ్వకుండా బౌండరీలతో చెలరేగింది. 33 బంతుల్లో 8 ఫోర్ల సహాయంతో 44 పరుగులతో నాటౌట్ గా నిలిచి టీమిండియాను విజయ తీరాలకు చేర్చింది. తద్వారా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను అందుకుంది.

ఈ ప్రపంచకప్ టోర్నీఆసాంతం అద్భుతంగా రాణించింది త్రిష. మొత్తం ఏడు మ్యాచుల్లో 77 సగటుతో మొతకతం 309 పరుగులు సాధించింది. తద్వారా ఈ టోర్నీలో అత్యధిక




పరుగులు సాధించిన బ్యాటర్ గా నిలిచింది. ఇందులో ఒక సెంచరీ కూడా ఉంది. స్కాట్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో త్రిష కేవలం 59 బంతుల్లోనే 110 పరుగులు సాధించింది.

**ఆల్ రౌండ్ పెర్ఫామెన్స్ తో..**

ఇక బౌలింగ్ విభాగంలోనూ త్రిష అదరగొట్టింది. కీలక సమయాల్లో తన స్పిన్ మ్యాజిక్ ను చూపిస్తూ బ్యాటర్లను పడగొట్టేసింది. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్ లో త్రిష అద్భుతంగా బౌలింగ్ చేసింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసింది. కీలకమైన మూడు వికెట్ల పడగొట్టి ప్రత్యర్థిని తక్కువ స్కోరుకు పరిమితం చేయడంలో కీలక పాత్ర పోషించింది. మొత్తానికి తన ఆల్ రౌండ్ పెర్ఫామెన్స్ తో భద్రాచలం పేరు మార్మోగిపోయేలా చేస్తోంది త్రిష.

స్పోర్ట్స్

# అభి'షేక్' చేశాడు

**37 బంతుల్లోనే అదిరే శతకం**

**విజృంభించిన బౌలర్లు**

**ఆఖరి టీ20లోనూ భారత్ విజయం**

**చిత్తుగా ఓడిన ఇంగ్లండ్**

**4–1తో సిరీస్ కైవసం**





**ముంబై:** అభిషేక్ శర్మ సుడిగాలి ఇన్నింగ్స్ (54 బంతుల్లో 7 ఫోర్లు, 13 సిక్సర్లతో 135)కు ఇంగ్లండ్ జట్టు బెంబేలెత్తిపోయింది. వాంఖడేలో అతడి సిక్సర్ల సునామీకి స్టాండ్స్ దద్దరిల్లిపోయాయి. పేసర్లు, స్పిన్నర్లు అనే తేడా లేకుండా ఎవరి బంతి అయినా క్రీజులో పడితే చాలు.. బౌండరీకే అన్నట్టుగా అభిషేక్ ఆటతీరు సాగింది. ఆ తర్వాత బౌలర్ల ఆధిపత్యానికి ఇంగ్లండ్ జట్టు కనీసం అభిషేక్ వ్యక్తిగత స్కోరును కూడా సాధించలేకపోయింది. ఫలితంగా ఆ జట్టు టీ20 చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 150 పరుగుల భారీ తేడాతో ఓడింది. అటు 4–1 తేడాతో టీమిండియా సిరీసను సగర్వంగా పూర్తి చేసింది. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా భారత్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 247 పరుగులు చేసింది. శివమ్ దూబే (13 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 30) వేగంగా ఆడాడు. కార్స్‌కు మూడు, ఉడ్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఛేదనలో ఇంగ్లండ్ 10.3 ఓవర్లలో 97 రన్స్ చేసి ఓడింది. సాల్ట్ (23 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 55) రాణించాడు. షమికి 3.. అభిషేక్, దూబే, వరుణ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా అభిషేక్.. ప్లేయర్ ఆఫ్ ద సిరీసగా వరుణ్ చక్రవర్తి నిలిచారు.

**ఒక్కడే ఆడేశాడు..:** టాస్ గెలిచి భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించిన ఇంగ్లండ్‌కు తామెంత పెద్ద తప్పు చేశామో రుచి చూపించాడు ఓపెనర్ అభిషేక్ శర్మ. బౌలర్లపై ఎలాంటి కనికరం లేకుండా అతడు చూపిన విధ్వంసానికి వాంఖడే పరుగుల హోరులో తడిసిపోయింది. పదేపదే స్టాండ్స్‌లోకి పడిన సిక్సర్లను తెచ్చేందుకు ఇంగ్లండ్ ఫీల్డర్లు తెగ కష్టపడ్డారు. అంతకుముందు ఇన్నింగ్స్ తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన ఓపెనర్ శాంసన్ అదే ఓవర్‌లో మరో 6,4తో అదరగొట్టాడు. కానీ రెండో ఓవర్‌లోనే ఉడ్ షార్ట్ పిచ్ బంతికి డీప్ స్క్వేర్‌లెగ్‌లో ఆర్చర్‌కు దొరికిపోయాడు. ఈ సిరీస్ ఆద్యంతం తను ఇలాంటి బంతులకే వెనుదిరగడం గమనార్హం. ఇక మూడో ఓవర్‌లో 4,6,6తో అభిషేక్ హవా సాగింది. తర్వాతి రెండు ఓవర్లలో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లతో 17 బంతుల్లోనే ఫిఫ్టీని కూడా పూర్తి చేశాడు. అప్పటికి ఇన్నింగ్స్‌లో ఐదు ఓవర్లు కూడా పూర్తికాలేదు. అటు తిలక్ (24) ఉన్న కాసేపు వేగంగా ఆడడంతో పవర్‌ప్లేలో జట్టు 95/1 స్కోరుతో నిలిచింది. ఆ తర్వాత స్పిన్నర్లు రషీద్, లివింగ్‌స్టోన్‌ల తొలి ఓవర్లలో అభిషేక్ రెండేసి సిక్సర్లతో పరుగులు రాబట్టాడు.

# ఆయన్ను తలచుకుంటూ వేదికపై రావడం

బాలీవుడ్ నటి సోనమ్ కపూర్ చాలా గ్యాప్ తర్వాత మీడియా ముందుకు వచ్చారు. ఇటీవల ఆమె ఓ ఫ్యాషన్ షోలో పాల్గొని సందడి చేశారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ దివంగత రోహిత్ బాల్‌కు నివాళిగా శనివారం ఏర్పాటు చేసిన షోలో ఆమె పాల్గొన్నారు. ర్యాంప్ వాక్ చేసిన అనంతరం రోహిత్ బాల్‌ను గుర్తు చేసుకున్నారు. స్టేజి పైనే కన్నీళ్లు పెట్టుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. రోహిత్ బాల్‌తో సోనమ్ కపూర్‌కు మంచి అనుబంధం ఉంది. ఆయన డిజైన్ చేసిన దుస్తులను ఆమె ఎక్కువగా సెలక్ట్ చేసుకునేవారు. ఈ షోలో పాల్గొవడానికి ముందు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "కళాత్మకత, దార్శనికతతో భారతీయ ఫ్యాషన్ రంగాన్ని లెజెండరీ రోహిత్ బాల్ ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లారు. ఆయన్ని గుర్తు చేసుకుంటూ ర్యాంప్‌పైకి అడుగుపెట్టడం భావోద్వేగంగా ఉంది. ఇది స్ఫూర్తిదాయకమైన ప్రయాణం" అని ఆమె పేర్కొన్నారు. 1961 మేలో శ్రీనగర్‌లో జన్మించిన రోహిత్ బాల్.. 1986లో తన సోదరుడు రాజీవ్‌తో కలిసి కెరీర్‌ను ప్రారంభించి దేశంలోని ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్‌గా గుర్తింపు పొందారు. ఈ రంగంలో తనదైన ముద్ర వేసి అనేక అవార్డులు అందుకున్నారు. గతేడాది నవంబర్‌లో ఆయన మృతి చెందారు.







## హ్యాట్రిక్ కాంబినేషన్..

# ది ప్యారడైజ్ స్టన్నింగ్ వార్త షేర్ చేసిన నాని

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని అభిమానులను ఎంటర్‌టైన్ చేసేందుకు వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న ది ప్యారడైజ్ నాని ఓదెల2 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి ఆసక్తికర విషయం షేర్ చేసింది నాని టీం.

ఈ చిత్రానికి పాపురల్ మ్యూజిక్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మా హ్యాట్రిక్ కాంబినేషన్.. అనిరుధ్‌కు స్వాగతం అంటూ ట్వీట్ చేశాడు నాని. ఇప్పటికే నాని–అనిరుధ్ కాంబోలో వచ్చిన జెర్సీ, గ్యాంగ్ లీడర్ సినిమాలు మంచి టాక్ తెచ్చుకున్నాయని తెలిసిందే. ఇక హ్యాట్రిక్ సినిమా ఎలా ఉండబోతుందోనని అప్పుడే చర్చించుకోవడం మొదలుపెట్టారు నెటిజన్లు, మూవీ లవర్స్. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ఇప్పటికే నాని– శ్రీకాంత్ ఓదెల టీం విడుదల చేసిన లుక్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడని వార్తలు వస్తుండగా.. దీనిపై నాని టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. నాని మరోవైపు హిట్ ఫేం శైలేష్ కొలను డైరెక్షన్‌లో మూడో పార్ట్ హిట్ 3 కూడా చేస్తుండగా.. ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.




# ఆకాశంలో ఒక తారలో లక్కీ భాస్కర్ హీరో దుల్కర్ సల్మాన్

గతేడాది లక్కీ భాస్కర్ సినిమాతో సూపర్ హిట్టందుకున్నాడు మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టిన ఈ స్టార్ యాక్టర్ మరో తెలుగు దర్శకుడు పవన్ సాదినేని దర్శకత్వంలో ఆకాశంలో ఒక తార సినిమా చేస్తున్నాడని తెలిసిందే. దుల్కర్ బర్త్ డే స్పెషల్‌గా గతంలోవిడుదల చేసిన టైటిల్, ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన వస్తోంది. దుల్కర్ సల్మాన్ కొత్త సినిమా ప్రయాణం మొదలైంది. ఆకాశంలో ఒక తార పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో ఇవాళ ఘనంగా జరిగింది. దుల్కర్ సల్మాన్, పవన్ సాదినేని, అశ్వినీదత్, అల్లు అరవింద్‌తోపాటు పలువురు ప్రముఖులు ఈవెంట్‌కు హాజరయ్యారు. త్వరలోనే ప్రిన్సిపల్ ఫొటోగ్రఫీ మొదలు కానుంది. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా డెబ్యూ ఇస్తోంది. సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్న ఈ మూవీ 2025లో విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్నట్టు సమాచారం. లైట్ బాక్స్, స్వప్నా సినిమాస్, వైజయంతీ మూవీస్, గీతా ఆర్ట్స్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# హస్య మూవీస్ బ్యానర్‌లో కిరణ్ అబ్బవరం

టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం గతేడాది క సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. కాగా ఈ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం దిల్‌రుబా సినిమాలో నటిస్తుండగా.. ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ రిలీజ్ కాకముందే కొత్త సినిమా ప్రకటించేశాడు కిరణ్ అబ్బవరం. మజాకా సినిమాకు తెరకెక్కిస్తున్న హస్య మూవీస్ బ్యానర్‌లో కొత్త సినిమా ప్రకటించాడు. ఈ సినిమా కిరణ్ అబ్బవరానికి 11వది కాగా.. హాస్య మూవీస్‌కు ఏడో సినిమా. అంతేకాదు ఈ మూవీ పూజా కార్యక్రమం రేపు ఉదయం 8:15 గంటలకు రామానాయుడు స్టూడియోలో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దర్శకుడు, టైటిల్‌తోపాటు నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై రేపు క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.



# గ్లోబల్ రేంజ్‌లో పుష్ప2 ట్రెండింగ్

అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమా థియేటర్లలో విడుదలై రెండు నెలలైంది. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించింది. 'బాహుబలి 2' కలెక్షన్లను సైతం అధిగమించింది. ఇక కొన్ని రోజుల క్రితమే ఓటీటీలోకి పుష్ప 2 వచ్చేసింది. ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ లోనూ ఈ మూవీ రికార్డులు బద్దలు కొడుతోంది. ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోన్న పుష్ప 2 సినిమాకు ప్రత్యేక గౌరవం దక్కింది. అదేంటంటే.. ఇక నెట్ ఫ్లిక్స్ తన సోషల్ మీడియా అధికారిక ఇన్ స్టా గ్రామ్ అకౌంట్ బయో చేంజ్ చేసింది. దిస్ పేజ్ అండర్ పుష్ప రూల్ అంటూ దీనికి క్యాప్షన్ ఇచ్చింది. అంటే మొత్తానికి నెట్ ఫ్లిక్స్ ను కూడా పుష్ప రాజ్ నే రూల్ చేస్తున్నాడన్నమాట. 'పుష్ప 2' సినిమా డిసెంబర్ 05న విడుదలైనప్పుడు లేని 25 నిమిషాల అదనపు సన్నివేశాలను 'పుష్ప 2 రీలోడెడ్ వెర్షన్ లో చేర్చారు. ఇప్పుడు దీనినే నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల చేశారు. 'పుష్ప 2' చిత్రం కన్నడ, తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. త్వరలో హిందీ వెర్షన్ ను కూడా స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

'పుష్ప 2' సినిమా ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. డిసెంబర్ 05న విడుదలైనప్పుడు లేని 25 నిమిషాల అదనపు సన్నివేశాలను 'పుష్ప 2' సినిమాలో కూడా చేర్చి నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల చేశారు. 'పుష్ప 2' చిత్రం కన్నడ, తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది.

